# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ బుధవారం, 20 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 21 పేజీలు 08 వెల : 6/-


# మా వాటా మాకు ఇవ్వండి-తెలంగాణ రైతుల్ని కాపాడండి

### తెలంగాణపై కేంద్రం వివక్ష.. యూరియా ఇవ్వాలంటూ కాంగ్రెస్ ఎంపీల ధర్నా

**న్యూఢిల్లీ :** తెలంగాణ రైతులను ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురి చేస్తోందని కేంద్రంపై కాంగ్రెస్ ఎంపీలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణకు యూరియా వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కూడా నిరసన కొనసాగించారు. పార్లమెంట్ ఆవరణలోని మకర్ ద్వారం వద్ద తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రఘురాం రెడ్డి, కడియం కావ్య, బలరాం నాయక్, వంశీ కృష్ణ, అనిల్‌కుమార్ యాదవ్, రఘువీర్ రెడ్డి, సురేశ్ షెట్‌కార్‌తో పాటు ఇతర కూటమి ఎంపీలు ధర్నా నిర్వహించారు. 'మా వాటా మాకు ఇవ్వండి –తెలంగాణ రైతుల్ని కాపాడండి' అంటూ నినాదాలు చేశారు. ఆందోళనకు ప్రియాంక గాంధీ మద్దతు తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్వహిస్తున్న యూరియా పోరాటానికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తరువాత సభలో ఎంపీ లిలిచామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్లకార్డు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. యూరియా సమస్య పరిష్కారం కోసం ఆందోళన కొనసాగిస్తున్న ఎంపీలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్చించారు. అంతకుముందు కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు వినతిపత్రం అందజేశారు. వారంలో 62వేల మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణకు సరఫరా చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎంపీలు వెల్లడించారు.






## ఉపరాష్ట్రపతి బరిలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

- ఇండియా కూటమి అభ్యర్థిగా ఎంపిక
- విపక్ష పార్టీల ఏకగ్రీవ నిర్ణయాన్ని ప్రకటించిన కాంగ్రెస్ చీఫ్ ఖర్గే
- నేడు నామినేషన్లు దాఖలు చేయనున్న అభ్యర్థులు..

సెప్టెంబర్ 9న ఎన్నికలు

న్యూఢిల్లీ: ఉప రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అనూహ్య నిర్ణయం తీసుకుంది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బూచిరెడ్డి సుదర్శన్రెడ్డి పేరును ఖరారు చేసింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం ఇండియా కూటమి నేతలతో కలిసి ఈ మేరకు ప్రభలన చేశారు. దేశంలో రెండో అత్యున్నత పదవికి జరగనున్న ఈ ఎన్నికలను సైద్ధాంతిక యుద్ధం'గా ఖర్గే అభివర్ణించారు. అందుకి విపక్షాలన్నీ ఐకంగా పోటీ పడుతున్నాయన్నారు. కాగా అధికార బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ పక్ష అభ్యర్థి తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్తో జస్టిస్ సుదర్శన్రెడ్డి పోటీ పడమన్నారు. సెప్టెంబర్ 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల కోసం జస్టిస్ సుదర్శన్ రెడ్డి, రాధాకృష్ణన్లు బుధవారం తమ నామినేషన్లు దాఖలు చేయనున్నారు. బుధవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ (పార్లమెంటు పాత భవనం)లో ఇండియా కూటమి సమావేశం జరగనుంది. మంగళవారం మధ్యాహ్నం ఖర్గే నివాసంలో, ఆయన అధ్యక్షతన జరిగిన ఇండియా కూటమి భేటీకి విపక్ష పార్టీల నేతలు శరద్ పవార్, సంజయ్ రౌత్, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, డెరిక్ ఓబ్రియెన్, కనిమొళి, తిరుచ్చి శివ, జాన్ బ్రిట్టాస్,

మిగతా 8లో..

# సుదర్శన్‌రెడ్డిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం..

### ఒకతాటిపైకి వచ్చి ఓటు వేద్దాం.. మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ప్రకటించడం తెలుగువారికి దక్కిన గౌరవమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన 42 మంది లోక్‌సభ, 18 మంది రాజ్యసభ సభ్యులంతా ఏకతాటి పైకి వచ్చి ఆయన్ను గెలిపించాలని కోరారు. సుదర్శన్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ సహా ఏ పార్టీతోనూ సంబంధం, అనుబంధం లేదని ప్రస్తావించారు. ఆయనకు ఏ పార్టీలోనూ సభ్యత్వమూ లేదని గుర్తు చేశారు. తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించేందుకు అందరమూ ఒకటైనట్లుగానే తెలుగువాడైన సుదర్శన్‌రెడ్డిని గెలిపించడానికి పార్టీలకు అతీతంగా అందరూ ఒక్కటి కావాలని పిలుపునిచ్చారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి విజయం కోసం కృషి చేయాలంటూ టీడీపీ, బీఆర్ఎస్, వైసీపీ, ఎంఐఎం, జనసేన పార్టీల అధినేతలు చంద్రబాబు, కేసీఆర్, వైఎస్ జగన్, అసదుద్దీన్ ఒవైసీ, పవన్ కళ్యాణ్‌లకు విజ్ఞప్తి చేశారు. ఇతర రాష్ట్రాల్లో సుదర్శన్‌రెడ్డికి మద్దతు కూడగట్టాలని వామపక్ష నేతలను కోరారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేషకుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి మాట్లాడారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ప్రకటించడం తెలుగు ప్రజల గౌరవ ప్రతిష్ఠలను పెంచిందని చెప్పారు. దేశ రాజకీయాల్లో.. ఎన్నికల్లో నెగ్గడానికి ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగ పరిచి ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేస్తున్న ఎన్డీయే ఒక పక్కన ఉంటే.. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ, రాజ్యాంగ బద్ధమైన సంస్థలను పరిరక్షించాలని చూస్తున్న ఇండియా కూటమి మరోపక్కన ఉంద ని వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లను రద్దు చేయాలని కుట్రలు చేస్తున్న వారిని ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడించేందుకు ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ప్రకటించడం మనందరికీ గర్వకారణమని చెప్పారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రాజకీయాలకు అతీతుడని, తెలంగాణ రైతు బిడ్డ, రాజ్యాంగ నిపుణుడని అన్నారు. తెలంగాణ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో జడ్జిగా, ఇతర రాష్ట్రాల్లో చీఫ్ జస్టిసగా సుదీర్ఘ కాలం సేవలు అందించారని గుర్తు చేశారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఆయన్ను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి తెలుగు వాడిపైన ఉందని చెప్పారు.



### ఎన్టీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

రాజ్యాంగ పరిరక్షణ కోసం న్యాయ కోవిదుడైన జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఉప రాష్ట్రపతి చేయాల్సిన అవసరం ఉందని సీఎం చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీల నాయకత్వాలు రాజకీయాలకు అతీతంగా ఆయనకు మద్దతు ఇవ్వాలని ఇండియా కూటమి, తెలంగాణ ప్ర భుత్వం తరపున కోరుతున్నానన్నారు. తెలుగు రాష్ట్రం నుంచి పీవీ నర్సింహారావు ప్రధాని అయినప్పుడు.. నంద్యాల లోక్‌సభకు జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన్ను గెలిపించేందుకు అప్పటి ప్రధాన ప్రతిపక్ష నేత, టీడీపీ అధినేత ఎన్టీఆర్ ముందుకు వచ్చారని గుర్తు చేశారు. తెలుగువాడైన పీవీ ప్రధాని కావడం తెలుగువారందరికీ గర్వకారణమని చెప్పిన ఆయన.. ఉప ఎన్నికల్లో టీడీపీ తరఫున అభ్యర్థిని పోటీకి పెట్టలేదని చెప్పారు. సిద్ధాంతపరంగా వైరుధ్యం ఉన్నా పీవీకి సంపూర్ణ మద్దతు పలికి ఆయన గెలుపునకు సహకరించి.. రాజకీయంగా విజ్ఞత ప్రదర్శించారని గుర్తు చేశారు.

మిగతా 8లో..

# కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కొట్టేయండి..

- ఆ రిపోర్టుపై స్టే ఇవ్వండి
- ఇందులో రాజకీయ కుట్ర దాగుంది
- హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు ఘటన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్, ఇరిగేషన్ మాజీ మంత్రి టి. హరీశ్‌రావు హైకోర్టులో వేర్వేరు పిటిషన్లను దాఖలు చేశారు. ఈ పిటిషన్లకు నెంబర్ కేటాయింపు వ్యవహారం రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. ఇందులో ప్రతివాదులుగా రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌లను చేర్చారు. 'ఇరిగేషన్ శాఖ గతేడాది మార్చి 14న జారీ చేసిన జీవో 6ను రద్దు చేయాలి, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ప్రణాళిక, డిజైన్, నిర్మాణంలో ఉన్న లోపాలు, నిర్లక్ష్యం, అవకతవకలు తదితర అంశాలపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జ్యుడిషియల్ కమిషన్ విచారించిన తీరు న్యాయబద్ధంగా లేదు. సుప్రీం కోర్టు తీర్పులకు భిన్నంగా వ్యవహరించింది. కోర్టు మాదిరిగా నివేదిక ఇచ్చింది. నిజ నిర్ధారణ చేయాల్సిన కమిషన్ ఏకపక్షంగా ఎవరు తప్పు చేశారో తేల్చేసింది. ఇదే నిజమని భావించడానికి వీల్లేదు. చట్ట నిబంధనల ప్రకారం కమిషన్ విచారణ చేయలేదు. సాక్షులుగా విచారణకు పిలిచింది. ఇతర సాక్షులను క్రాస్ ఎగ్జామ్ చేయడానికి అవకాశం ఇవ్వలేదు. రాజకీయ ఉద్దేశంతో కమిషన్ నియామకం జరిగింది. ప్రభుత్వం ముందే కాళేశ్వరం ప్రాజెక్టలో అక్రమాలు జరిగాయనే నిర్ణయానికి వచ్చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కీర్తిని కించపర్చాలన్న ఉద్దేశంతోనే కమిషన్ ఏర్పాటు చేసింది. 2007లో ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుగా ప్రణాళిక రూపకల్పన జరిగినప్పటికీ మహారాష్ట్రతో తలెత్తిన అంతర్‌రాష్ట్ర సమస్యల కారణంగా 2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగాక సెంట్రల్ పబ్లిక్ సెక్టర్ సంస్థ ద్వారా జరిపించిన సర్వే రిపోర్టు ఆధారంగా ప్లాన్ తెప్పించుకుని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద బ్యారేజీల నిర్మాణాలతో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం నిర్మాణం జరిగింది. తెలంగాణకు తాగు, సాగు నీరు ఇచ్చాం. ధాన్యం పంటలు వృద్ధి సాధించాం. కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి సెంట్రల్ వాటర్ కమిషన్, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ, టెక్నికల్ అడ్వైజరీ కమిటీ అనుమతులు ఇచ్చాయి. మేడిగడ్డ ప్రాజెక్టులో ఒక్క పిల్లర్ బీటలు వారడంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఈ ఏడాది జులై 31న నివేదిక ఇచ్చింది. నివేదికలో మాజీ సీఎం కేసీఆరే స్వయంగా ప్రాజెక్ట్ ప్రదేశాలను ఎంచుకున్నారని, క్యాబినెట్ ఆమోదం లేకుండా పరిపాలనా ఆమోదాలు ఇచ్చారని కమిషన్ ఏకపక్షంగా తేల్చింది. కాంట్రాక్టర్లకు అనుకూలంగా, అదనపు పనులు మౌఖిక ఆదేశాల ద్వారా అప్పగించారని కమిషన్ చెప్పడానికి ముందు తమకు ఇతర సాక్షులను క్రాస్‌ఎగ్జామ్ చేసేందుకు వీలుగా నోటీసులు ఇవ్వలేదు. కమిషనర్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్–1952 ప్రకారం కమిషన్‌కి వాస్తవాలు కనుగొనే అధికారం మాత్రమే ఉంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఆ చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు తప్పు చేశారో తేల్చడానికి వీల్లేదు. ఎవరు తప్పు చేశారో తేల్చడానికి అధికారం లేదు. శిక్ష విధించే అధికారమూ లేదు. ఆ చట్టంలోని సెక్షన్ 8–బి, 8–సి ప్రకారం, ఒక వ్యక్తి ప్రవర్తనపై దర్యాప్తు చేపట్టినా లేదా ఆ వ్యక్తి ప్రతిష్ఠ దెబ్బతినే అవకాశం ఉన్నప్పుడు ఆ వ్యక్తికి ముందుగా కమిషన్ నోటీసు ఇవ్వాలి. ఇతర సాక్షులను క్రాస్ ఎగ్జామిన్ చేసే హక్కు కల్పించాలి.




మిగతా 8లో..



# దమ్ముంటే పెట్రో ధర తగ్గించండి

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

జిఎస్‌టి కౌ న్సిల్ సమావేశం బుధవారం(ఆగస్టు 20) జరుగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి మాజీ మంత్రి కెటిఆర్ మంగళవారం బహిరంగ లేఖ రాశా రు. జిఎస్‌టి స్లాబ్ రద్దు లేదా మార్పు అంటూ కేంద్రం గత వారం రోజులు గా ప్రచారం చేసుకుంటుందని చెప్పారు. వీటి ద్వారానే ప్రజల జీవితాల్లో నిజమైన దీపావళి వస్తుంది అంటూ ప్రాపగాండ చేస్తోందని విమర్శించారు. జిఎస్‌టిలో 12 శాతం శ్లాబ్‌ను రద్దు చేసి, పేద,మధ్యతరగతి ప్రజలకు ఏదో మేలు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజలను మభ్యపెట్టే మరో 'జుమ్లా' తప్ప మరొకటి కాదు అని, మొత్తం జిఎస్‌టి పరిధిలోని 22 లక్షల కోట్లకు పైగా వచ్చే ఆదాయంలో ఈ 12 శా తం స్లాబ్ వాటా కేవలం 5 శాతం మాత్రమే అని పేర్కొన్నారు. ఇంత నామమాత్రపు వాటా ఉన్న స్లాబ్‌ను రద్దు చేసి,అందులోని వస్తువులను వేరే స్లాబుల్లోకి మార్చి దేశ ప్రజలందరినీ ఉద్ధరించినట్లు మోడీ ప్రభుత్వం చెప్పుకోవడం హాస్యాస్పదంగా కనిపిస్తుదని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ధరలు తగ్గించి, దేశ ప్రజలకు 'అసలైన దీపావళి'ని అందిస్తామని హామీ ఇచ్చారని, ఆ మాటల పట్ల చిత్తశుద్ధి ఉంటే, ధరల మంటకు ప్రధాన కారణమైన పెట్రోల్, డీజిల్, ఎల్పిజి ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. గత దశాబ్దకాలంగా

మిగతా 8లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
20-08-2025


## ఎన్‌జిఎస్‌లో వరల్డ్ ఫోటోగ్రఫీ డే

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, నిజామాబాద్ ఎన్విరాన్మెంట్ అండ్ వైల్డ్ లైఫ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో దాస్ నగర్‌లో గల నవ్యభారతి గ్లోబల్ స్కూల్ లో ప్రపంచ ఛాయాచిత్ర దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ అగర్వాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ కే. సంతోష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా నూతనంగా హాజరైన విద్యార్థులకు ఛాయాచిత్రం అంటే ఏమిటి, ఎలాంటి కెమెరాలు వినియోగించాలి, ఎక్కడెక్కడ ప్రదేశాలలో చాయ చిత్రాలు తీసుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు చక్కగా వివరించారు. అనంతరం ఆయన వద్ద ఉన్న విలువైన కెమెరాలను విద్యార్థులకు చూపించి వాటి ప్రత్యేకతను వివరించారు. అదేవిధంగా ఈ కెమెరాలతో చిత్రీకరించిన అనేక అద్భుతమైన ఛాయా చిత్రాలను ఎగ్జిబిషన్ గా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోవింద్ ఝువర్, కోశాధికారి జుగల్ జాజు, డైరెక్టర్ ఒకేషనల్ సర్వీసెస్ వి. శ్రీనివాసరావు, కార్యనిర్వహణ అధికారి గోపాల్ కిరణ్, తులసీదాస్ పటేల్, ఆకుల అశోక్, జ్ఞాన ప్రకాష్, డాక్టర్ అంకిత్ అగర్వాల్, బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాల, అక్షరధాం పాఠశాల, నవ్య భారతి గ్లోబల్ స్కూల్ పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించండి

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



పట్టణంలో మౌళిక వసతులు కలిపించాలని బోధన్ పట్టణ మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ కు పలువురు వినతి పత్రం అందజేశారు.వర్షాల వల్ల 38వార్డు లలో ఉన్న రోడ్లు డ్రైనేజీ, శానిటేషన్ విషయంలో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 35,12, వార్డులలో రోడ్లు పైన ఏర్పడిన గొంతులను పూడ్చాలని డ్రైనేజీ లు శుభ్రం చెయ్యాలని కోరారు. వర్షాల వల్ల ఇండ్ల మధ్యలో నిలిచి ఉన్న నీటిని తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.మురుగు నీరు నిలువ వల్ల దోమలు ఎక్కువ అవ్వడం తో ప్రజలు అనారోగ్యానికి గురై విషజ్వరాల బారిన పడుతున్నారని అన్నారు. త్వరలో వినాయక చవితి పండగ ఉన్నందున మండపాల వద్ద పరిసరాలు శుభ్రం చెయ్యాలని కోరారు.త్వరలో మిలాదునబి పండగ సందర్భంగా ర్యాలీకి ఇబ్బందులు లేకుండా రహదారుల మరమ్మత్తులు చేయాలన్నారు.వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా ఎస్, సి. ఎస్ టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రామ కృష్ణ ,బి ఆర్ ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు నాగుల రవిశంకర్ గౌడ్,శంకర్,అబ్దుల్ రహీం అత్తారి,తదితరులు ఉన్నారు.

## నూడా చైర్మన్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



బోధన్ మండలం కల్దుర్కి గ్రామం కుర్మ సంఘం జిల్లా అధ్యక్షులు నూడా చైర్మన్ కేశ వేణు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.అనంతరం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో కేశ వేణును కలిసి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్దుర్కి కురుమ సంఘం అధ్యక్షులు లు సిరిగిరి రామ్ ,కార్యదర్శి గౌరు గొండ, అశోక్, సభ్యులు శ్రీనివాస్ ,నాగొండ, ఈరు గొండ, గంగాధర్, శేఖర్, ప్రకాశ్, సుధాకర్, యువకులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హొంగర్గ గ్రామాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్..

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



బోధన్ మండలం లోని హొంగర్గ గ్రామాన్ని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మంగళవారం పరిశీలించారు.ఎగువ ప్రాంతం నుండి వరద నీరు వచ్చి చేరడంతో మంజీరా నది ,గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గోదావరి బ్యాక్ వాటర్ హొంగర్గ గ్రామ శివారులోకి వచ్చాయి. మహారాష్ట్ర ,తెలంగాణ రాష్ట్ర లను కలుపుతూ ఖండ్ గాం వద్ద ఉన్న వంతెన పై నుంచి నీరు ప్రవహంచడంతో రాక పోకలు నిలిచి పోయాయి.నీటి ఉధృతిని అదనపు కలెక్టర్ పరిశీలించారు.వరద నీరు గ్రామం లోకి ప్రవేశించే సందర్భాలలో తీసుకోవాలిసిన జాగ్రత్తల పై తాసిల్దార్ విట్ఠల్ తో చర్చించారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్య సాధనకు కృషి చేయాలి

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్




జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ సాగు జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 3500 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యం కాగా, ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళ వారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓ లకు ఆయిల్ పామ్ సాగుపై శిక్షణ నిర్వహించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతిపై క్లస్టర్ల వారీగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. ఎంతో లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పిం చాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో 5630 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరిగిందని, ఈ సంవత్సరం1500 ఎకరాలలో ఆయిల్ పామ్ గెలలు కోతకు వచ్చాయని తెలి పారు. రైతులతో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు నేరుగా పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహి ంచేందుకు ప్రభుత్వం పలు రకాల సబ్సిడీలను అందిస్తోందని అన్నారు. ఈ పంటను ఒకసారి నాటితే 4 సంవత్సరాల తర్వాత దిగుబడులు ప్రారంభం అవుతాయని, 30 సంవత్సరాల పాటు నిరంతర ఆదాయాన్ని ఇస్తుందని, కోతులు ముట్టని, పందుల బెడద, దొంగల బెడద లేని, తక్కువ కూలీలు అవసరమయ్యే పంట ఆయిల్ పామ్ అని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలకు 90 శాతం రాయితీని ప్రభుత్వం భరిస్తుందని, రైతు కేవలం ఒక ఎకరానికి 1000 రూపాయల చొప్పున జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి, నిజామాబాద్ పేరిట డీడీ చెల్లిస్తే 50 మొక్కలు ప్రీ యూనిక్ కంపెనీ వారిచే అందిస్తామని తెలిపారు. ఆయిల్ పామ్ మధ్యలో మొక్కజొన్న, జొన్న, పసుపు, కూరగాయలు, సోయా వంటి అంతర పంటలను సాగు చేసుకోవచ్చని, ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు ఎకరానికి రూ. 4200ల చొప్పున రైతు ఖాతాలో సంవత్సరానికి ఒకసారి జమ చేస్తారని వివరించారు. చిన్న, సన్నకారు, ఐదెకరాల లోపు విస్తీర్ణం ఉన్న వారికి 90 శాతం రాయితీ, ఎస్సీ, ఎస్టీ రైతులైతే 100 శాతం రాయితీ, 5 ఎకరాల పైబడి విస్తీర్ణంలో సాగు చేసే వారు 80 శాతం రాయితీ కింద డ్రిప్ సౌకర్యం పొందవచ్చని



తెలిపారు. ఈ విషయాలను రైతులకు అర్థమయ్యే విధంగా తెలియజేస్తూ, లక్ష్యానికి మించి అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేప ట్టేలా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జె. గోవిందు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, ప్రీ యూనిక్ కంపెనీ ప్రతినిధులు, మండలాల ఏ.ఓలు, ఏ.ఈ.ఓలు పాల్గొన్నారు.

# విఆర్ఎలను యదా స్థానంలో కొనసాగించాలి

### యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు సబ్బని లత

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న విఆర్ఎ లను యదా స్థానంలో కొనసాగించాలని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు సబ్బని లత డిమాండ్ చేశారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న విఆర్ఎ లను గత రెండు సంవత్సరాలుగా ఇంజినీరింగ్ సెక్షన్ లోని గార్డెన్స్ లో విధులు నిర్వహిస్తున్న 15 మంది వీఆర్ఎలను ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శానిటేషన్ సెక్షన్ మారుస్తూ ఆర్డర్ ఇవ్వడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో ఏ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాల్టీ లలో వీఆర్ఏ లను శానిటేషన్ సెక్షన్ కు కేటాయించలేదని నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో సబ్బని లత మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసి వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించడం జరిగిందన్నారు. గత రెండు సంవత్సరాలుగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో వివిధ సెక్షన్ల లో 60 మంది వీఆర్ఏలు విధులు నిర్వహిస్తున్న వారిలో 15 మంది మహిళా విఆర్ఎలు గత రెండు సంవత్సరాలుగా ఇంజినీరింగ్ సెక్షన్, గార్డెన్స్ లో విధులు నిర్వహిస్తున్న వారిని అక్కడ గార్డెన్స్ లో విధులను ఖాళీగా ఉంచి 15 మందిని శానిటేషన్ సెక్షన్ లోకి ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించారు. 15 మంది వీఆర్ఏ లను యధాస్థానంలో నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (బిఎల్ టీయూ) జిల్లా కార్యదర్శి మేకల రాజేందర్, బిఎల్ టీయూ నగర అధ్యక్షుడు అనిల్ కుమార్, మున్సిపల్ వీఆర్ఏలు, ఎస్. మంజుల, దేవమ్మ నర్సు బాయి, సురేఖ, సాయిలు, కార్మికులు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి వాలీబాల్ సెలక్షన్ ప్రాబబుల్స్‌లో జిల్లా బాలికల జట్టు ప్రథమ స్థానం

### భారత జట్టు ప్రాబబుల్స్ ఎంపికలకు హిమ తేజ, ప్రణీత

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ – 15 బాలికల వాలీబాల్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ లో నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ప్రాబబుల్స్ సెలక్షన్స్ లో తెలంగాణ రాష్ట్రం నుంచి మొత్తం 32 జిల్లాలు ప్రాతినిధ్యం వహించాయి. అయితే ఫైనల్ మ్యాచ్ లో నిజామాబాద్ వర్సెస్ సూర్యాపేట జట్లు తలపడ్డాయి. ఇందులో అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించిన జిల్లా బాలికల జట్టు బెస్ట్ ఆఫ్ త్రీ లో 5 – 15, 6 – 15 సెట్లు గెలిచి 2 – 0 సెట్ల తేడాతో ఘన విజయం సాధించి టోర్నమెంట్లో విజేతలుగా నిలిచారు. అయితే తెల ంగాణ రాష్ట్రంలో నుంచి మొత్తం 8 మంది బాలికలను ఎంపిక చేయగా ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాకు చెందిన ఇద్దరు బాలికలు ఎంపికయ్యారు. వీరిలో ఆర్మూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న హిమతేజ, మగ్గిడి జిల్లా పరిషత్ హై స్కూల్లో 9వ తరగతి చదువుతున్న ప్రణీత చోటు సాధించారు. వీరు ఈనెల 25 నుంచి 29 వరకు మహారాష్ట్రలోని పూణేలో నిర్వహించనున్న ఇండియా ప్రబబుల్స్ జట్టు ఎంపికల్లో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఎంపికైన భారత తుది జట్టు డిసెంబర్ నెలలో చైనాలో జరగనున్న వరల్డ్ ఎస్ జి ఎఫ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఫెడరేషన్ వాలీబాల్ టోర్నమెంట్లో ప్రాతినిధ్యం వహించనున్నట్లు జిల్లా జట్లకు కోచ్ కం మేనేజర్ గా వ్యవహరించిన మగ్గిడి జిల్లా పరిషత్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ మధు తెలిపారు.

# గోదావరికి భారీ వరదలు.. బ్రిడ్జిపై నుండి ప్రవహిస్తున్న గోదావరి..





టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి / రెంజల్

గోదావరి నదికి భారీ వరదలు పోటెత్తాయి.కందకుర్తి ఎగువ ప్రాంతమైన మహారాష్ట్ర లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నదిలో నీటిమట్టం గంటగంటకూ పెరుగుతోంది.దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.నిజామాబాద్ జిల్లాలోని రెంజల్ మండలం కందకుర్తి వద్ద ఉన్న అంతర్రాష్ట్ర వంతెన పూర్తిగా మునిగిపోయింది. వరదనీరు వంతెన పై నుండి ప్రవహిస్తుంది. దీంతో ఈ వంతెన మీదుగా రాకపోకలు నిలిచిపోయాయి. వరద ప్రవాహం ఉద్ధృతంగా ఉండడంతో బ్రిడ్జి దాటి వెళ్లకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వరద నీరు కందకుర్తిలోని రామాలయం వెనుక వరకు చేరి, చుట్టుపక్కల పంట పొలాలను పూర్తిగా ముంచేసింది. వరద ఉద్ధృతి మరింత పెరిగే అవకాశం ఉందని రెవెన్యూ, పోలీస్ అధికారులు తెలిపారు.ఈ మేరకు ప్రజలు, రైతులు, పశువుల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరి వైపు వెళ్లకూడదని,చేపల వేటకు కూడా వెళ్లవద్దని హెచ్చరించారు.ప్రమాదాన్ని నివారించడానికి, రెంజల్ పోలీసులు కందకుర్తి వద్ద చెక్పోస్ట్ ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహిస్తున్నారు. వరద దృశ్యాలను చూడటానికి ప్రజలు వంతెన వద్దకు చేరుకుంటున్నారని పోలీసులు తెలిపారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని,అనవసరంగా బయటకు రావద్దని అధికారులు కోరారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
20-08-2025
3

# పల్లె దవాఖాన, ఎరువుల గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఎడపల్లి మండలం జైతాపూర్, తానాకలాన్ గ్రామాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో భాగంగా ఆయన పల్లె దవాఖాన, సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను సందర్శించారు.

### పల్లె దవాఖానాలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆదేశం..

జైతాపూర్ గ్రామంలోని కొత్తగా నిర్మించిన పల్లె దవాఖానా భవనాన్ని కలెక్టర్ సందర్శించారు.అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రూర్బన్ పథకం కింద నిర్మించిన ఈ భవనానికి విద్యుత్ సౌకర్యం లేకపోవడాన్ని గమనించి, తక్షణమే విద్యుత్ కల్పించాలని అధికారులను ఆదేశించారు. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలకు చిన్నపాటి సదుపాయాలు కల్పించడంలో జాప్యం చేయడం వల్ల అసౌకర్యం ఏర్పడుతుందని అన్నారు.



భవిష్యత్తులో కొత్త ప్రభుత్వ భవనాలకు అన్ని వసతులు పూర్తి స్థాయిలో ఉండేలా పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

### పాస్ బుక్ లేకున్నా ఎరువులు పంపిణీ చేయాలి

అనంతరం కలెక్టర్ తాణాకలాన్‌లోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేశారు.గిడ్డంగిలో నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ మాదిరిగానే వచ్చే యాసంగి సీజన్ కు కూడా ఎరువుల కొరత లేకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. ఒకవేళ పట్టా పాస్ పుస్తకాలు లేని రైతులు పంటలు సాగు చేస్తుంటే, వారికి కూడా ఎరువులు పంపిణీ చేయాలని ఆదేశించారు. అయితే, వారు నిజంగానే పంటలు వేశారా లేదా అని పక్కాగా నిర్ధారించుకోవాలని సూచించారు. జిల్లాలో యూరియా,ఇతర ఎరువుల కొరత లేదని, రైతుల అవసరాలకు సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు.



# ఆపరేటర్లకు పని భారం తగ్గించండి

### సిరికొండ ఏఈ చంద్రశేఖర్ కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / సిరికొండ



విద్యుత్ శాఖ లోని డిచ్పల్లి డివిజన్ సిరికొండ సెక్షన్ సబ్ స్టేషన్లలో పనిచేస్తున్న ఆపరేటర్ల పని భారాన్ని తగ్గించాలని కోరుతూ సిఐటియు యుఈఈయుహెచ్ - 1829 యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో సిరికొండ ఆపరేషన్ ఏఈ చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నలుగురు చేసే పని ఒక ఆపరేటర్ చేయడంతో అధిక పని భారం అవుతుందన్నారు. అయినప్పటికీ ప్రస్తుతం ఇద్దరితోనే పని ఎల్లదీయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ విషయంపై నిజామాబాద్ ఆపరేషన్ ఎస్ ఈ, డి ఈ టెక్నికల్, ఏ డి ఈ లు సైతం ముగ్గురు ఆపరేటర్లతో పనిచేయించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినప్పటికీ అమలు కావడం లేదన్నారు. ఈ నేపథ్యంలో నాయకుల వినతి పత్రానికి స్పందించిన సిరికొండ ఏఈ త్వరలో 10 డ్యూటీల పని విధానాన్ని అమలు చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. దీనికి సంబంధించిన ఛార్జ్ చార్జిషీట్ విడుదల చేస్తామని అన్నారు. ఒకవేళ ఈ విధానాన్ని అమలు చేయని పక్షంలో యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బట్టు గంగాధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, ట్రెజరర్ పాకాల మహేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మురళి యాదవ్, నల్లూరి నరేష్, ఈశ్వర్, శశికాంత్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కన్యక పరమేశ్వరి ఆలయ వార్షికోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద గల శ్రీ వాసవీ కన్యక పరమేశ్వరీ ఆలయ ద్వితీయ వార్షికోత్సవం శ్రావణ బహుళ ఏకాదశి మంగళవారం ఘనంగా నిర్వహించారు.తెల్లవారు జామునుండి అమ్మవారికి అభిషేకము,లలితా సహస్రనామ పారాయణము, కుంకుమార్చన నిర్వహించారు.వార్షికోత్సవంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ,డిఈ యోగేష్ పాల్గొన్నారు. ఆలయానికి తరలివచ్చిన భక్తుల కొరకు కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కమిటీ అధ్యక్షులు గంజి వేంకటేశం,గౌరవ అధ్యక్షులు కొత్త రాజేశ్వర్, కార్యదర్శి కంటాల రమేశ్, కోశాధికారి పబ్బ మురళి, సభ్యులు గంగం కిరణ్ కుమార్,మాశెట్టి వెంకన్న, మాటూరి నాగదుర్గ,ముత్యాల నాగనాథ్, మాశెట్టి శివకుమార్ తదితరులున్నారు.

# జైతాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన కలెక్టర్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం, జైతాపూర్ గ్రామంలో ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్న పలు ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయనతో అదనపు కలెక్టర్ అంకిత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కూడా ఉన్నారు.జైతాపూర్‌లో మొత్తం 74ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.వాటిలో 15 ఇళ్ల నిర్మాణాలు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. ఈ ఇళ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అసంపూర్తిగా ఉన్న చిన్న చిన్న పనులను వెంటనే పూర్తి చేయాలని లబ్దిదారులకు సూచించారు.నిర్మాణాలు పూర్తయిన ఇళ్లకు సంబంధించిన బిల్లుల చెల్లింపుల గురించి కలెక్టర్ ఆరా తీశారు. చివరి విడతగా లక్ష రూపాయలు రావాల్సి ఉందని లబ్దిదారులు చెప్పగా, వెంటనే వారి ఖాతాల్లో బిల్లులు జమ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ఇళ్లకు విద్యుత్, మిషన్ భగీరథ నీటి సరఫరా వంటి కనీస వసతులను త్వరగా కల్పించాలని ట్రాన్స్‌కో ఏఈ. ముఖ్తార్, ఆర్.డబ్ల్యు.ఎస్ డీ.ఈ. రాకేష్‌లకు సూచించారు. ప్రారంభోత్సవాల నాటికి ఎటువంటి పనులు పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు. ఇళ్ల ఆవరణలో ఖాళీ స్థలం ఉంటే పూలు, పండ్ల మొక్కలు నాటాలని లబ్దిదారులకు సూచించారు. నిర్మాణాలకు ముందుకు రాని వారి స్థానంలో అర్హులైన కొత్త లబ్దిదారులను గుర్తించాలని అధికారులకు ఆదేశించారు ఇళ్ల నిర్మాణం విషయంలో అనవసరమైన ఆర్భాటాలకు పోయి అప్పుల ఊబిలో కూరుకుపోవద్దని హితవు పలికారు.గతంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై తనకు ఇచ్చిన సమాచారంకు, క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని తనకు సరైన సమాచారం ఇవ్వలేదని సంబంధిత అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయని,



ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా త్వరలోనే ప్రారంభోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు.జైతాపూర్‌లోని 15ఇళ్లకు వారంరోజుల్లో ప్రారంభోత్సవాలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్దిదారులందరూ వెంటనే నిర్మాణాలను మొదలుపెట్టి త్వరగా పూర్తి చేసుకోవాలని,దీనికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.కలెక్టర్ వెంట జిల్లా గృహ నిర్మాణ సంస్థ పీడీ పవన్ కుమార్, నివర్తి, స్థానిక అధికారులు తదితరులు ఉన్నారు.

# 'ఫిజికల్ డైరెక్టర్ బాలమణికి డాక్టరేట్ పట్టా'

### గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఫిజికల్ డైరెక్టర్ బి. బాలమణి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిరాజ్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ బాలమణి ఇటీవల ఫిజికల్ ఎడ్యుకేషన్ లో పీహెచ్డీ ని పూర్తి చేశారు. అయితే మంగళవారం హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ లో గల ఓయూ టాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన 84వ కాన్వకేషన్ డే సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. రవీందర్ కుమార్ ఈ డాక్టరేట్ అవార్డును ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాలమణికి అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి, అధ్యాపక బృందం, సిబ్బంది తదితరులు అభినందించారు.

# సిర్పూర్ జడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు జాతీయస్థాయి బహుమతులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్

మోపాల్ మండలం సిరిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి బహుమతులు అందుకున్నారు. పాఠశాలలో చదువుతున్న జే. రచన, ఎం. మాధురి, ఎం. మేఘనలు వురిమల్ల ఫౌండేషన్ ఖమ్మం వారి జాతీయస్థాయి కథా కవితా బహుమతులు గెలుచుకున్నారని ప్రధానోపాధ్యాయులు వి. సత్యనారాయణ తెలిపారు. గత ఏప్రిల్ మాసంలో వురిమల్ల ఫౌండేషన్ ఖమ్మం వారు జాతీయస్థాయిలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు కథా రచన, కవితల పోటీని నిర్వహించారు. ఈ పోటీలో సుమారు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలలోని తెలుగు విద్యార్థులు సైతం పాల్గొన్నారు. ఈ పోటీల ఫలితాలను ఆదివారం ఫౌండేషన్ అధ్యక్షుడు వురిమల్ల సునంద, సభ్యులు ప్రకటించారు. ఈ పోటీలలో సిర్పూర్ ఉన్నత పాఠశాలకు నాలుగు బహుమతులు లభించాయి. జే. రచన (10వ తరగతి - ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం) కు కథా, కవితా రచనలో రెండు బహుమతులు, ఎం. మాధురి (10వ తరగతి) కి కథా రచనలో ఎం. మేఘన (10వ తరగతి ) కు కవితా రచనలో బహుమతులు లభించాయని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ అంతర్జాతీయ బహుమతులు సాధించాలని వారు కోరారు. విద్యార్థులను తెలుగు సృజన రంగంలో నిరంతరం ప్రోత్సహిస్తూ ఇలాంటి పోటీలకు మార్గదర్శనం చేస్తున్న తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్లను వారు




అభినందించారు. బహుమతులు సాధించిన ఈ విద్యార్థులకు ఆగస్టు 24న ఖమ్మంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ బహుమతుల కింద నగదును, సర్టిఫికెట్, మెమెంటోను ఫౌండేషన్ వారు అందించి సత్కరించనున్నారు. ఈ అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, గాయత్రి, అక్బర్ బాషా, వందన, డాక్టర్ హజారే శ్రీనివాస్, లలిత పాల్గొన్నారు.

# నుడా చైర్మన్‌కు బర్త్డే విషెస్ తెలిపిన సిఎస్ఐ ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు పుట్టినరోజు సందర్భంగా చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా స్థానిక సంఘ ప్రతినిధులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక గురువు, సెంటనరీ చర్చ్ ప్రెస్బిటర్ ఇంచార్జ్ రెవరెండ్ సి. హెచ్. జార్జ్ ప్రత్యేకంగా ప్రార్థన చేసి ఆశీర్వదించారు. ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఉత్తమ సేవలను అందించి ప్రజాదరణ పొందాలని కోరారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయక గురువులు రెవరెండ్ ప్రకాష్, రెవరెండ్ కృపాకర్, సభ్యులు జవాజి పాల్ విలియమ్స్, అక్కపర్తి క్రిస్టఫర్, కోదాటి ప్రణయ్ కుమార్ సోనా తదితరులు పాల్గొన్నారు.



# దొంగతనం జరిగిన ఎటిఎం సెంటర్ స్థలాన్ని పరిశీలించిన సి పి

### వీలైనంతవరకు త్వరలో నేరస్తులను పట్టుకోవాలని ఆదేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్




నిజామాబాద్ నగరంలోని ఓ ఏటీఎం లో దొంగతనానికి పాల్పడిన స్థలాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పరిశీలించారు. మంగళవారం తెల్లవారుజామున టౌన్ 3 పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రశేఖర్ కాలనీలో ఎస్బిఐ బ్యాంక్ ఎటిఎం లో గుర్తు తెలియని నేరస్తులు గ్యాస్ కట్టర్ తో ఏటీఎంలో ప్రవేశించి దొంగతనం కొరకు ప్రయత్నం చేయగా అలర్ట్ మెసేజ్ అందుకున్న టౌన్ 3 పోలీసులు సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకోగా వారు ఈకో వ్యాన్లో పారిపోయి పాల్ద గ్రామ శివారులో వ్యాన్ వదిలేసి పారిపోయినట్లు తెలిపారు. ఈ సంఘటన స్థలాన్ని, ఏటీఎం సెంటర్ ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సందర్శించి నేరం జరిగిన విధానాన్ని పరిశీలించి ఎస్సై హరిబాబు, సిఐ శ్రీనివాస్ రాజు లకు సూచనలు ఇచ్చి వీలైనంతవరకు త్వరగా నేరస్తులను పట్టుకోవాలి అని ఆదేశించారు. క్లూస్ టీం, సిసిఎస్ టీం అధికారులకు కేసు పరిశోధనకు సంబంధించి ఆదేశాలు జారీ చేశారు.

# అక్రమ రవాణా చేస్తున్న ఎండు గంజాయి పట్టివేత..

### వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ సిఐ పి. స్వప్న

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



అక్రమంగా రవాణా చేస్తున్న ఎండు గంజాయిని ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నట్లు సిఐ పి. స్వప్న తెలిపారు. ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి ఆదేశానుసారం సారంగాపూర్ సమీపంలోని హెచ్పి పెట్రోల్ పంప్ వద్ద విశ్వాసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారులు బృందం కలిసి సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో ఒక ఆటోలో అక్రమంగా ఎండు గంజాయిని రవాణా చేస్తూ అవసరం అయిన వారికి విక్రయిస్తున్నట్లు తెలిసిన విశ్వాసనీయ సమాచారం మేరకు ఈ సోదాలు నిర్వహించామన్నారు. ఇందులో సయ్యద్ వసీం అనే వ్యక్తి వద్ద 100 గ్రాముల ఎండు గంజాయి లభించిందన్నారు. ఎక్సైజ్ సోదాలలో అక్రమంగా రవాణా చేస్తున్న ఎండు గంజాయితోపాటు అతని వద్ద ఉన్న మొబైల్, రవాణాకు వినియోగించిన ఆటోను సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం సయ్యద్ వసీం పై కేసు నమోదు చేసి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కు తదుపరి చర్యల కోసం అప్పగించామన్నారు. ఎక్కడైనా ఎండు గంజాయి రవాణా విక్రయం లాంటివి జరిగితే 87126 58970 నెంబర్ కు తెలియజేయాలని సిఐ స్వప్న ప్రజలకు సూచించారు. ఈ సోదాలలో సిబ్బంది బి. రామ్ కుమార్, హమీద్, విష్ణు, అవినాష్, భోజన్న పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
20-08-2025
4

# యూరియాను వ్యవసాయ సాగుకు మాత్రమే వినియోగించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

## యూరియా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

## రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝూ

## అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, రామగుండం సిపి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా ఉందని, యూరియాను పంట సాగుకు మాత్రమే వినియోగించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మంగళవారం జిల్లాలోని కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాపనపల్లి వద్ద యూరియా ఎరువుల అక్రమ రవాణా నియంత్రణ కోసం ఏర్పాటుచేసిన అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝూ, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల సమన్వయంతో ఏర్పాటుచేసిన టాస్క్ ఫోర్స్ టీంతో యూరియా అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 2500 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, గత సంవత్సరం ఆగస్టు 19 నాటితో పోలిస్తే 500 మెట్రిక్ టన్నుల యూరియా ఎక్కువగా విక్రయించడం జరిగిందన్నా రు. యూరియా లేదనే అవాస్తవాన్ని ఎవరు నమ్మకూడదని, సాగుకు అవసరమైన 3 బస్తాలలో 2 బస్తాలను ఇప్పటికే రైతులకు అందించడం జరిగిందని, మిగిలిన 1 వస్తా యూరి యాను సకాలంలో అందిస్తామని తెలిపారు. రైతులకు రాయితీతో రూ.265లకు ఒక బస్తా చొప్పున యూరి యా అందించడం జరుగుతుందని, పంట సాగుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించకూడదని సూచించారు. అధిక మొత్తంలో యూరియా కొనుగోలు చేసే వారి వివరాలను పరిశీలించడం జరుగుతుందని, అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆగస్టు 14న సరైన ఆధారాలు లేకుండా అక్రమంగా యూరియా రవాణా చేస్తున్న వాహనాన్ని పట్టుకొని, సంబంధిత వ్యక్తులపై 6ఏ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. యూరియా విక్రయ దుకాణదారులు తమ దుకాణంలో యూరియా నిల్వలు, ధరల పట్టికను ప్రదర్శించాలని, వ్యవసాయ శాఖ అధికారులు యూరియా సంబంధిత వివరాలతో ప్రతిరోజు నివేదిక అందించాలని తెలిపారు. డ్రోన్ లతో పిచికారి చేసే మినీ యూరియా జిల్లాలోని చెన్నూర్ లో అందుబాటులో ఉందని, అవసరం కలిగిన రైతులు వినియోగించుకోవాలని సూచించారు. రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝు మాట్లాడుతూ, చెక్ పోస్ట్ లో పోలీస్ సిబ్బందితో పాటు వ్యవసాయ, రెవెన్యూ శాఖల సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ, యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. ఈ చెక్ పోస్ట్ వద్ద గత రెండు రోజుల క్రితం యూరియా ను అక్రమంగా రవాణా చేస్తున్న వారిని పట్టుకొని, వారిపై కేసు సైతం నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వ్యవసాయ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించడం జరిగిందని, అదేవిదంగా జిల్లా సరిహద్దు లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడంతో పాటు 24/7 సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, ఎక్కడ కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా నిల్వలను అందు బాటులో ఉంచడం జరిగిందన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం వాహనా తనిఖీ సమయ ంలో వివరాలు నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు వాహన తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వుంటూ, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి, అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో చెన్నూరు రూరల్ సిఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్ఐ రాజేందర్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# చిన్నగూడూరులో కస్తూర్బా పాఠశాల భవనం వెంటనే పూర్తి చేయాలి

## ఎస్ఎఫ్ఐ విద్యార్థి పోరు గర్జన యాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్నగూడూరు మండల కేంద్రానికి మంజూరైన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవన నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి మంగళవారం మండల కేంద్రానికి చేరుకున్న లివిద్యార్థి పోరు గర్జన జీపు యాత్రలిలో భాగంగా దశరథి సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ప్రభుత్వం విద్యా రంగాన్ని పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అయినా రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరని ఎద్దేవా చేశారు. 8,500 కోట్ల స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగులోనే ఉన్నాయనిలిలి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, విభజన హామీలను సాధించడంలో ఎంపీలు నిర్లక్ష్యంగా ఉన్నారని ధ్వజమెత్తారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ గత రెండు సంవత్సరాలుగా నిరంతర పోరాటం చేస్తోందని మధు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 16 మండలాలు, 700 కి.మీ మేరకు లివిద్యార్థి పోరు గర్జన యాత్రలి కొనసాగుతుందని చెప్పారు. యాత్రలో గుర్తించిన సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నేతలు దాశరథి రంగాచార్య, కృష్ణమాచార్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గందసిరి జ్యోతి బసు,జిల్లా నాయకులు ఎండి అమీర్, గుండ్ల రాకేష్ కళ్యాణి ఆకాశ్,రెబెల్లి శ్రుతి, ఉదయ్,మహేష్,నవీన్ ,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ సేవలు అందించిన జిల్లా ఉపాధ్యాయురాలికి అవార్డు ప్రధానం

## జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ సదయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




రాష్ట్రంలో 2022, 2023 సంవత్సరాలలో ఉర్దూ ఉపాధ్యాయులుగా విశేష సేవలు అందించిన వారికి తెలంగాణ ఉర్దూ అకాడమీ ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుల అవార్డులను అందించడం జరిగిందని, ఈ క్రమంలో జిల్లాలోని జన్నారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న రజియా భాను అవార్డు పొందారని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 173 మంది ఉపాధ్యాయులు ఈ గౌరవాన్ని పొందారని, నిబద్ధతతో పని చేసి సేవలు అందించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఏ లక్ష్మణ్ కుమార్, ఉ ర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం తో పాటు 25 వేల రూపాయల నగదు బహుమతి అందించారన్నారు. రజియా భాను పాఠశాలలో నాణ్యమైన ఉర్దూ బోధనతో పాటు విద్యార్థుల భాష నైపుణ్యాలు, సాంస్కృతిక విలువలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారని, పిల్లల సంరక్షణ కొరకు చైల్డ్ కేర్ కార్యక్రమాలు నిర్వహించి, తాత్కాలిక భవనాల స్థానంలో శాశ్వత భవనాల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారని తెలిపారు.

# సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన రామగుండం సిపి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మంగళవారం జిల్లాలోని సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ పరిసరాలను పరిశీలించడం తోపాటు భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనితీరు, అదేవిధంగా స్టేషన్ లో ఎక్కువ నమోదయ్యే కేసులపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. స్టేషన్ రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి, రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులపై ఆరా తీసి, నేరాల నియంత్రణను తీసుకుంటున్న చర్యలను అధికారుల నుండి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఏసిపి ఆర్ ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, సిసిసి నస్పూర్ ఎస్ఐ ఉపేందర్ లు పాల్గొన్నారు.

# భూ భారతిలో భూ సమస్యల పరిష్కారంలో సర్వేయర్లదే కీలక పాత్ర

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం-2025 రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడంలో సర్వేయర్లదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2వ బ్యాచ్ లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమానికి భూ కొలతల శాఖ అధికారి శ్రీనివాస్ తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చట్టాన్ని ప్రవేశపెట్టి, రెవెన్యూ సదస్సులు నిర్వహించి, దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఈ దరఖాస్తులను రికార్డులతో సరిచూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుందని, ఈ ప్రక్రియలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని తెలిపారు. 1971లో ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో భూ రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఇనాం, సీలింగ్ చట్టం ప్రవేశపెట్టి ఒకే సర్వే నెంబర్ లో పెద్ద మొత్తంలో భూ విస్తీర్ణం కలిగిన భూస్వాముల నుండి 10 ఎకరాలు సీలింగ్ చట్టం క్రింద తీసుకోవడం జరిగిందన్నారు. టేనేంట్ యాక్ట్ క్రింద భూస్వాముల నుండి లీజుకు తీసుకుని సాగు చేస్తున్న కౌలుదారులకు హక్కు కల్పించి, సీలింగ్ నుండి పట్టా ఇవ్వడం జరిగిందన్నారు. ఒకే సర్వే నెంబర్లు పట్టా, సీలింగ్, కాంప్లికేషన్ రకాల భూములను గుర్తించి, రికార్డుల ప్రకారం చర్యలు తీసుకునేవారని, 1973 -74 నుండి రెవెన్యూ వ్యవస్థ ప్రారంభమైన తర్వాత 100 ఎకరాలలో 10 ఎకరాలు సీలింగ్ పట్టా చేయడం జరిగిందని తెలిపారు. సర్వేయర్లు దరఖాస్తులను రికార్డులతో సరిచూసి, క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, సీలింగ్ భూమిని గుర్తించాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని సూచించారు. ప్రస్తుతం వచ్చే దరఖాస్తులను రిజిస్ట్రేషన్, మార్పులు, భూధార్ గుర్తింపు, ఇతర ఆధారాలను పరిశీలించి, సీలింగ్, పట్టా, 38-ఈ, ప్రభుత్వ భూములను గుర్తించాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని తెలిపారు. పట్టాదారులు తమ భూమి అభివృద్ధి సమయంలో రోడ్లకు కొంత భూమిని కేటాయించాలని, ఈ విషయంపై పట్టాదారులకు వివరించాలని, దరఖాస్తు సమయంలో వివరాలను పూర్తిగా పరిశీలించాలని సూచించారు. మొదటి విడతలో ఎంపికైన 162 మంది లైసెన్స్ డ్ సర్వేయర్లకు శిక్షణ అందించి, 2వ విడతలో 169 మందికి శిక్షణ అందించడం జరుగుతుందని, సర్వేయర్లు శిక్షణలో చట్టంలోని పూర్తి వివరాలు తెలుసుకోవాలని, తమ విధులను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని, అసలైన పట్టాదారులు, ప్రభుత్వ భూములను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో అధికార యంత్రాంగం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి/మందమర్రి రూరల్:-



గత వారం రోజుల నుండి జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం మండలంలోని అందుగులపేట గ్రామంలోని వాగు, కల్వర్టు ప్రాంతాలను ఆయన మండల తహశీల్దార్ సతీష్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వరద పరిస్థితులలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 నంబర్ ఏర్పాటు చేసి, 24 గంటలు అందుబాటులో ఉంటూ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందుగులపేట గ్రామంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న కల్వర్టు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో మురుగు కాలువలు, రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, వాగులలో వరద ఉధృతిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మురుగునీటి కారణంగా దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిలువలను ఎప్పటికప్పుడు తొలగించాలని, బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ పిచికారి చేసి, దోమల వృద్ధిని నిరోధించాలని, సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. తాగునీటి కారణంగా వ్యాప్తి చెందే వ్యాధులను నియంత్రించేందుకు క్లోరినేషన్ చేయాలని, కాచి చల్లార్చి వడపోసిన నీటిని తాగే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భారీ వర్షాల కారణంగా వాగులు, నది, చెరువులలో వర్షపు నీరు అధికంగా ఉన్నందున చేపల వేటకు వెళ్లకూడదని, వరద పరిస్థితులలో పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు టామ్ టామ్ తో అవగాహన కల్పించాలని సూచించారు. మీడియా ప్రతినిధులు ప్రజలలో నెలకొన్న ఆందోళనలు తొలగించే విధంగా వాస్తవ కథనాలను తెలియజేయాలని తెలిపారు. జిల్లాలో మరో 24 గంటలు వర్ష సూచన ఉందని, జిల్లాలో దెబ్బతిన్న నివాస గృహాల వివరాలతో నివేదిక రూపొందించి, ప్రభుత్వానికి అందించడం జరిగిందని, పొలాలలో ఉన్న వరద నీరు తగ్గిన తర్వాత పంట నష్టాన్ని అంచనా వేసి, నివేదిక అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాగులు, నది వద్దకు ఎవరు వెళ్లకుండా బందోబస్తు చర్యలు చేపడుతున్నామని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర సేవలు అందించేందుకు 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, రక్షణ పరికరాలతో సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆర్ఐ గణపతి, కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కదారి జీవన్ కుమార్, గ్రామ మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, గ్రామ కార్యదర్శి వీరేందర్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఫోటో భవన్లో నిర్వహించిన వేడుకల్లో ముందుగా అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం అసోసియేషన్ జెండాను ఆవిష్కరించారు. తదనంతరం పట్టణంలోని సింగరేణి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జిల్లా సీనియర్ ఫోటోగ్రాఫర్లు వైద్య రవి, సోమ బాలాజీ, కల్లాటి రాజు, జయశంకర్ లను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు వడ్లకొండ కనకయ్య గౌడ్, కోశాధికారి బద్రి సతీష్, గౌరవ సలహాదారులు నక్క తిరుపతి, ఎంవీ సత్యనారాయణ, జాడి ముకుందం, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, ఉపాధ్యక్షులు నక్క పవన్, లక్కిరెడ్డి అనిధర్ రెడ్డి, ఆర్ సుజిత్, తాళ్లపల్లి రమేష్, కార్యదర్శులు పసుల రవి, పగిడి రాజలింగు, ప్రచార కార్యదర్శులు కందుకూరి శ్రీకాంత్, బన్నీ శివ, కార్యనిర్వాహక కార్యదర్శి జూపాక సది, మాజీ ఉపాధ్యక్షులు కామెర గణేష్, విక్టరీ అశోక్, కామెర మహేందర్, సభ్యులు సిహెచ్ రవి, మేడి అభిలాష్, ఐమాక్స్ ప్రసాద్, బుజ్జి హరి, భారత్, వరుణ్, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (15-08-2025)12345_times of varha main (13-2).qxd 8/20/2025 4:59 AM Page 5

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

**బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాస్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని జిల్లాలోని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాస్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. గణేష్ మండపాలను ఆన్లైన్లో నమోదు విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర పోలీసు వెబ్సైట్లో గణేష్ విగ్రహాల ఏర్పాటు ఊరేగింపు, అనుమతి కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇది కేవలం మండపం నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే అని, ఈ సమాచారంతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందన్నారు. పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తర్వాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్లో దరఖాస్తు కొరకు https://policeportal.tspolice.gov.in/ లింకును క్లిక్ చేసి, అందులో దరఖాస్తుదారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ, సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటున్నారు, అదేవిధంగా మండపం నిర్వాహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే అని స్పష్టం చేశారు. ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపం ఏర్పాటుచేస్తే స్థలం కోసం సంబంధించి శాఖలతో అనుమతి తీసుకోవాలని, స్థలం వారి అనుమతి తీసుకోవాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలని సూచించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలన్నారు. మండపాల్లో శోభయాత్ర సందర్భంగా ఎట్టి పరిస్థితులను డీజే ఏర్పాటు చేయరాదని తెలిపారు. గణేష్ మండపంలో 24 గంటలు ఇద్దరు వాలంటరీ లు ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనలను దృష్టిలో ఉంచుకొని మండపాలలో భక్తుల కోసం క్యూ లైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలన్నారు. గణేశ మండపాల వద్ద ఎప్పుడైనా అగ్నిప్రమాద సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా దగ్గర్లో రెండు బకెట్ల నీళ్లు, రెండు బస్తాల ఇసుక, యాంటీ ఫైర్ ఈక్విప్మెంట్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్య మతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడడం, పూర్తిగా నిషేధమని తెలిపారు. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని, పోలీస్ అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారన్నారు. మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, వ్యక్తులు కనిపించిన తక్షణమే డయల్ 100, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి పుకార్లు, వదంతులు నమ్మకూడదని, ఎవరికైనా ఎలాంటి సందేహం ఉన్న డయల్ 100, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పోలీసులకు సహకరిస్తూ, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, వినాయక నవరాత్రులు, శోభాయాత్ర పూర్తి చేయాలని తెలిపారు.

# ఉద్యోగులందరు నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి

**ఏరియా ఇంచార్జ్ జిఎం విజయ్ ప్రసాద్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**




సింగరేణి ఉద్యోగులందరూ నిబద్ధతతో వారికి కేటాయించిన విధులను నిర్వర్తించాలని మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ చైర్మన్,ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఆర్ విజయ్ ప్రసాద్ తెలిపారు. సింగరేణి సిఎండి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలలో భాగంగా మంగళవారం ఏరియాలోని ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం, కేకే 5 గనిలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను, సాధించిన విషయాలను, భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం, సింగరేణి అమలు చేస్తున్న సంక్షేమం,ఫైనాన్స్ తదితర విషయాలను కార్మికులకు విపులంగా వివరించారు. కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు, కంపెనీకి ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలు, సాధించాల్సిన పనులను సైతం చర్చించారు. ఈసందర్భంగా ఏరియా ఇంచార్జ్ జిఎం విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులందరు కంపెనీ సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు.అదేవిధంగా ఉద్యోగులందరూ తమ పని తీరును మెరుగుపరచడం వలన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం సులువుతుందన్నారు. అనంతరం ఉత్పత్తి పెంపునకు మంచి సలహాలు ఇచ్చిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ సభ్యులు డిజిఎం ఎఫ్ అండ్ ఏ ఆర్విఎస్ఆర్కే ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఐఈడి ఎస్ఈ కే కిరణ్ కుమార్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి కంది శ్రీనివాస్, గ్రూప్ ఇంజనీర్ రాంప్రసాద్, కేకే 5 గని మేనేజర్ శంభూనాథ్ పాండే, రక్షణ అధికారి రమేష్, సంక్షేమ అధికారిని రవళి, అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# పట్టణానికి చేరుకున్న రెజాంగ్లా రాజ్ కలశ యాత్ర

**యాదవ సంఘం నేత బండి సదానందం యాదవ్ సారథ్యంలో భారీ ర్యాలీ**

**యాదవ శౌర్యానికి నివాళి, దేశభక్తికి నిదర్శనం**

**యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానంద యాదవ్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



దేశం కోసం ప్రాణాలు అర్పించిన చేసిన 114 మంది యాదవ వీర యోధుల సంస్మరణార్థం అహిర్ (యాదవ)రెజిమెంట్ స్థాపన కోసం బీహార్ నుండి ప్రారంభమైన 122 రోజుల రెజాంగ్లా రాజ్ కలశ యాత్ర మంగళవారం పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో యాత్రకు ఘనస్వాగతం పలుకుతూ, పట్టణంలోని ఇందు గార్డెన్ నుండి మొదలుకొని టోల్ ప్లాజా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, 1962లో జరిగిన భారత్, చైనా యుద్ధంలో 3,000 మంది చైనా సైనికులను ఎదుర్కొని, 1400 మందిని మట్టుబెట్టి, దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన 114 మంది యాదవ వీర యోధుల సంస్మరణార్థంగి, అహిర్ (యాదవ్) రెజిమెంట్ స్థాపన కోసం బీహార్ నుండి ప్రారంభమైన 122 రోజుల రెజాంగ్లా రాజ్ కలశ యాత్ర, ఇప్పటికే 28 రాష్ట్రాలను దాటి, ఆగస్టు 9న నారాయణపేట వద్ద తెలంగాణలోకి ప్రవేశించిందని, నేడు యాత్ర జిల్లా నుండి మహారాష్ట్రలోకి ప్రవేశిస్తుందన్నారు. యాదవుల శౌర్యానికి నివాళులు అర్పిస్తూ, దేశభక్తికి నిదర్శనంగా నవంబర్ 19న ఢిల్లీలో కలశ యాత్ర చేరుకొని, అక్కడ భారీ ఎత్తున యాదవ సంఘం మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి యాదవుడు ఈ యాత్రలో పాల్గొని, వీర మరణం పొందిన యాదవ ముద్దుబిడ్డలకు గౌరవం తెలుపుతూ, యాదవ జాతి గౌరవాన్ని నిలబెట్టాలని, మన చరిత్రను మనమే రాసుకుందామని, ఇది మన శౌర్య ప్రదర్శన అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నరేష్ యాదవ్, నాయకులు ఆర్ లక్ష్మణ్ యాదవ్, యశ్వంత్ రాజ్ యాదవ్, జక్కుల శ్రీనివాస్, మాజీ ఆర్మీ సైనిక అధికారి కిరణ్ కుమార్ యాదవ్, సంతపుష్ యాదవ్ లు పాల్గొన్నారు.

# చిలుక తన్మయి జన్మదినం సందర్భంగా సాయి భోజన్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**




జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు చిలుక గట్టయ్య, సంధ్యారాణి వ కుమార్తె చిలుక తన్మయి జన్మదినం సందర్భంగా వారి సహకారంతో ఆసుపత్రిలోని గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరిలు తెలిపారు. ఆసుపత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అందజేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ,ట్రస్ట్ తో ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరుచుద్దామని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ అని తెలిపారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 81065 50532, ఫౌండర్స్ 99592 69975, 9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, రావుల స్వామి, ఆరెల్లి కుమార్, మల్లేష్, సాయిబాబా, దాతలు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో మంగళవారం జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అప్పసు రామన్న ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం అసోసియేషన్ జెండాను ఆవిష్కరించారు. తదనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు. ఏ ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అప్పసు రామన్న మాట్లాడుతూ, మాటల్లో చెప్పలేని మధుర జ్ఞాపకం, వేయి మాటలు చెప్పలేని భావన ఫోటో మాత్రమే చెబుతుందని, మన మధుర జ్ఞాపకాలను తర్వాతి తరాలకు అందిస్తుందని తెలిపారు. నిత్యజీవితంలో సంఘటనలకు నిలువెత్తు సాక్ష్యం ఫోటో ఒకటేనని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఫోటోగ్రాఫర్ కు ఆసరా పెన్షన్ ఇవ్వాలని, అదేవిధంగా ఫోటో స్టూడియో కు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈసందర్భంగా పలు అవార్డుల గ్రహీత జక్కుల రాజు ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్వాస తిరుపతి, కోశాధికారి ముక్కర శ్రీనివాస్, మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు అసెంబ్లీ రాజబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి సత్యనారాయణ, మాజీ ప్రధాన కార్యదర్శి దేవి రవీందర్, మాజీ కోశాధికారి సీపతి రవి, విజయ డిజి ప్రెస్ శ్రీనివాస్, విశ్వ ల్యాబ్ విజయ్, పూజ ల్యాబ్ తిరుమల రెడ్డి, సీనియర్ ఫోటోగ్రాఫర్ సోమ బాలాజీ, అంగారి మల్లికార్జున్, కల్లేటి రాజు, ఎంకె రాము, రమణయ్య, ఎస్ఎన్ లచ్చన్న, టీఎన్ఎస్ శ్రీనివాస్, ఆవునూరి సాగర్, విరాట్ శేఖర్, మిత్ర వేణు, మల్లేష్, రాజేష్, దుర్గం వెంకటేష్, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందించాలి

**ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి కొండు బానేష్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**




రైతులందరికీ పూర్తిస్థాయిలో యూరియా అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా కార్యదర్శి కొండు బానేష్ మంగళవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా వివిధ గ్రామాల్లో ఫెర్టిలైజర్, డిసిఎంఎస్, పిఏసిఎస్ కేంద్రాల్లో రైతులకు ఎరువులను అధిక ధరలు అమ్ముతున్న డీలర్లపై తనిఖీలు నిర్వహించి, యూరియా కొరత సృష్టించి, అధిక ధరలకు అమ్ముతున్నా ఎరువుల షాపులను రద్దు చేయాలని, రైతులకు ఎరువులను సబ్సిడీతో ఇవ్వకుండా అధికంగా వసూలు చేసిన డీలర్ల లైసెన్స్ రద్దు చేసి కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వ నిర్ణీత ధర కన్నా అధిక ధరకు యూరియా అమ్ముతున్న డీలర్ల పై సైతం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. యూరియా కొరతను ఆసరాగా చేసుకుని రైతులను నిలువను దోచుకుంటే వ్యవహారంపై వ్యవసాయ అధికారులు దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయానికి డీలర్లు అమ్మకాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సబ్సిడీతో రైతులకు అందాల్సిన ఎరువులు పక్కదారి పట్టకుండా దళారుల చేతులలోకి పోకుండా చూడాలని సూచించారు. ఎరువుల దుకాణాలపై వ్యవసాయ అధికారులు దృష్టి పెట్టకపోవడం వల్ల దళారులు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి, రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు ఎరువులు విక్రయించినప్పుడు బిల్లులు సైతం ఇవ్వడం లేదని తెలిపారు. ఫెర్టిలైజర్ షాప్ లపై అధికారులు నిరంతరం తనిఖీలు చేస్తూ ఉండాలని సూచించారు. మారుమూల ప్రాంతాల్లో ఎరువుల దుకాణాలు ఏర్పాటు చేసుకొని, పేద, మధ్య తరగతి రైతులు నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని, యూరియాను రైతులకు పూర్తిస్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో రైతులందరిని ఏకం చేసి, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

# పెద్ద మల్లారెడ్డిలో హౌస్ టు హౌస్ సర్వే ప్రోగ్రాంలో పాల్గొన్న ఏఎన్ఎం లు

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**



భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డిలో ఇటీవల కురిసిన వర్షాలకు డ్రమ్ములలో, కుండీల లో మురికి నీరుగా తయారై అనారోగ్యానికి గురవుతారని వర్షం నీళ్లను తీసేశారు. ఈరోజు50 ఇండ్లను ఇంటింటి సర్వే నిర్వహించి లార్వా, ఫీవర్ డెంగ్యూ, పాజిటివ్ కేసు, సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏఎన్ఎం, .హేమలత, స్వరూప, ఇంటి పరిసరాలను చుట్టు పక్క ల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పెద్ద మల్లారెడ్డి-మల్లు పల్లి గ్రామాల మధ్య రాకపోకలు బంద్




**టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్**

భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి, మల్లు పల్లి గ్రామాల మధ్య రహదారి మూసివేసినట్లు పెద్ద మల్లారెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల రెండు గ్రామాల మధ్య ఉన్న వాగు పొంగి పోతుంది. దీంతో ప్రజలు ఆ దారి వెంట వెళ్లకూడదని సూచించారు. వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

# యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా ‘లిటిల్ హార్ట్’ టీజర్..

‘90 మిడిల్ క్లాస్ బయోపిక్’ ఫేమ్ మౌళి తనుజ్, ‘అంబాజీపేట మ్యారేజి బ్యాండు’ మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ ‘లిటిల్ హార్ట్’. ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. ‘90 మిడిల్ క్లాస్ బయోపిక్’ ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ ఈ మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా కంటెంట్ నచ్చి నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి సెప్టెంబర్ 12న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. మంగళవారం ఈ చిత్ర టీజర్ ను బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. “సినిమా టీజర్ నాకు బాగా నచ్చింది. ఈ కామెడీ మూవీ అందరికీ నచ్చుతుంది” అని అన్నారు.

since: 2007
ట్రైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
20-08-2025
6

# కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి 'బంగారు' అడుగు

- వేలంలో కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్
- సింగరేణి చరిత్రలో తొలిసారిగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశం
- భవిష్యత్ లో మైనింగ్ చేసే సమయంలో 37.75 శాతం రాయల్టీ
- సింగరేణి సిఎండి ఎన్ బలరామ్
- అభినందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ట్రైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి సంస్థ కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం కార్యరూపం దాల్చింది. కర్ణాటకలోని దేవ దుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఆన్లైన్ వేలంలో 37.75 శాతం రాయల్టీ ని కోట్ చేయడంతో సింగరేణి ఎల్-1 బిడ్డర్ గా నిలిచినట్లు సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. దీంతో కీలక ఖనిజాన్వేషణలో సింగరేణి శుభారంభం చేసినట్లు అయిందన్నారు. సింగరేణిని ఇతర రంగాల్లోకి విస్తరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా చేస్తున్న ప్రయత్నంలో తొలి విజయాన్ని సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ గనుల్లో అన్వేషణను పూర్తి చేస్తామన్నారు.

### త్వరలోనే కర్ణాటకలో సింగరేణి అన్వేషణ

కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి నిక్షేపాలు ఉన్న ఈ ప్రాంతంలో సింగరేణి అన్వేషణ విభాగం ఆధ్వర్యంలో త్వరలో పరిశోధన చేయనుంది. వివిధ రకాల అన్వేషణల అనంతరం తుది ఫలితాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం కేంద్రం ఈ గనులను మైనింగ్ కోసం వేలంలో వేస్తుంది. ఆ గనులను సింగరేణి లేదా ఇతర సంస్థలు దక్కించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ గనులను మైనింగ్ కోసం దక్కించుకున్న సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలో 37.75 శాతాన్ని ఆ గని జీవిత కాలం పాటు సింగరేణికి చెల్లించాల్సి ఉంటుంది. ఈ అన్వేషణ కోసం సుమారు 90 కోట్ల రూపాయలు వ్యయం అవుతుండగా, అందులో 20 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ గా చెల్లిస్తుంది.

### రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అభినందనలు

బొగ్గు మైనింగ్ లో 136 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థ తొలిసారిగా బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ ను వేలంలో దక్కించుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క లు తమ హర్షం ప్రకటించారు. సింగరేణి సంస్థ తనకున్న అపారమైన అన్వేషణ అనుభవం, బొగ్గు తవ్వకం అనుభవంతో కీలక ఖనిజాల అన్వేషణలోనూ దేశంలో ఒక అగ్రగామి సంస్థగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో సింగరేణి అంతర్జాతీయ సంస్థగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ కు, ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేశారు.

### మూడు గనుల వేలంలో పాల్గొన్న సింగరేణి

కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 13న మొత్తం 13 కీలక ఖనిజాల అన్వేషణ లైసెన్స్ ల కోసం వేలం ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో సింగరేణి సంస్థ పాలుపంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో అన్వేషణకు అనువైన బ్లాక్లపై సింగరేణి నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి, అధ్యయనం చేయడం జరిగింది. అనంతరం మధ్యప్రదేశ్ లోని పదార్ లోని ప్లాటినమ్ గ్రూప్ ఎలిమెంట్స్ బ్లాక్, ఆంధ్రప్రదేశ్ లోని చంద్రగిరి వద్ద ఉన్న ఒంటిల్లులోని రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ బ్లాక్, కర్ణాటకలోని బంగారం, రాగి బ్లాక్లు తమకు అనువైనవని గుర్తించడం జరిగింది. వీటి కోసం ఆగస్టు 13, 14, 19 తేదీల్లో కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ వేలం నిర్వహించింది. ఇందులో ఈ ఆగస్టు 19న జరిగిన వేలంలో కర్ణాటకలోని దేవదుర్గ్ లోని బంగారం, రాగి బ్లాక్ల అన్వేషణ లైసెన్స్ ను సింగరేణి దక్కించుకోవడం విశేషం.

## శ్రీ కోట దుర్గమ్మ ఆలయంలో అన్న ప్రసాద వితరణ మహోత్సవ వేడుకలు..




ట్రైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కనక దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో మంగళవారం అమ్మవారి భక్తుడు కురుపాటి మమతు యోగేశ్వర్ వారి ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ఆలయంలోని అమ్మవారి మూలవిరట్టుకు జలాభిషేకం, పంచామృత అభిషేకం చేపట్టి, అందంగా అలంకరించి, ధూప ,దీప ,నైవేద్యాలు, సమర్పించి, హారతులు ఇచ్చారు. మహిళలచే సామూహికంగా లలిత, విష్ణు, సహస్ర నామ పారాయణం చేపట్టారు. సామూహిక కుంకుమార్చన మహోత్సవం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు అన్నప్రసాద వితరణ దాతకు పూలమాల, జ్ఞాపికా,శాలువతో ఘనంగా సన్మానించి అభినందన లు, శుభాకాంక్షలు, తెలియజేశారు. వారికి ,వారి కుటుంబానికి ఎల్లవేళలా విశ్వపాలిని జగన్మాత ఆశీస్సులు లభించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, మహిళలు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

### 43 తులాల వెండి చమాయిల్ బహుకరణ...

దుర్గామాత ఆలయం కోట గల్లి బాన్సువాడ అమ్మవారికి మంగళవారం వెండి చెమాయిలు నలభై మూడు తులాలు అమ్మవారి గుడికి సమర్పించడం జరిగింది. బి. మనోరమ వారి కుమారుడు బలరామన్ కేస్కర్ దాతగా నిలిచారు. వీరి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరుకున్నారు.

### అమ్మవారిని దర్శించుకున్న పోచారం అరుణ..

బాన్సువాడ కోట గల్లి దుర్గమ్మ ఆలయాన్ని మంగళవారం నాడు రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు అసెంబ్లీ సీనియర్ ఎమ్మెల్యే బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కూతురు పోచారం అరుణమ్మ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఆమెను పూలమాల, జ్ఞాపికా,శాలువతో ఘనంగా సన్మానించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆమె వెంట పోచారం కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.

## సిపిఐ పార్టీ 4.వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### దుబాస్ రాములు పిలుపు..

ట్రైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ సిపిఐ పార్టీ కార్యాలయంలో మంగళవారం నాడు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ ను ఉద్దేశించి సిపిఐ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్ రాములు మాట్లాడుతూ సిపిఐ పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభలు ఆగస్టు నెల 20. ,21,22..తేదీలలో మేడ్చల్ జిల్లా గాజుల రామారం లో మూడు రోజులపాటు జరుగుతాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ రాష్ట్ర మహాసభలకు జాతీయ నాయకులు, సిపిఐ పార్టీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ, మాజీ పార్లమెంటు సభ్యులుఎమ్మెల్యేలుముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ మహాసభలో గత కార్యక్రమాలను సమీక్ష చేసుకొని నూతనఎజెండాతోపార్టీబలోపేతం కొరకు భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకుంటిందని ఆయన తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో డి శంకర్, చెన్నం సురేష్, కమ్మరి రాములు, ఒల్లెపు గంగాధర్, కృష్ణ, నర్సింలు, గంగామణి, జమున, సంగయ్య, తదితరులు, పాల్గొన్నారు.

## సీనియర్ ఫోటోగ్రాఫర్ దండు సంజీవరావును కి సన్మానం

ట్రైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫోటో కెమెరా సృష్టికర్త అయిన లూయిస్ డాగురేచిత్రపటానికి మంగళవారం నాడు పూలమాల వేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి శేఖర్, కోశాధికారి వెంకటేష్, గంగాధర్ యాదవ్, దత్తు, ఫయాజ్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం బాన్సువాడ పట్టణ సీనియర్ ఫోటోగ్రాఫర్ దండు సంజీవరావు ఇంటికి వెళ్లి సన్మానించడం జరిగింది.

## నాగులవంచ రైతు వేదికలో రైతు నేస్తం

ట్రైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం జరిగింది. శాస్త్రవేత్తలు మామిడి తోటలకు సంబంధించి వచ్చేటటు వంటి వ్యాధులు వాటి నివారణోపాయాలు గురించి రైతులకు శాస్త్రవేత్తలు వివరించినారు . రైతుల యొక్క సందేహాలకు శాస్త్రవేత్తలు సమాధానాలు ఇచ్చి నివృత్తి చేసినారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి బంధం కళ్యాణి ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, ఎల్లంపల్లి సతీష్,కోలేటి పెద్దబ్రహ్మం , ఆలస్యం శ్రీనివాసరావు, బొడ్డుగర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వైద్యం అందిస్తున్న ఆర్ఎంపిలను ప్రభుత్వం ఆదుకోవాలి

### శిక్షణ ఇచ్చి అధికారిక సర్టిఫికెట్లను అందించాలి

### ఆర్ఎంపి సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు

ట్రైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




ప్రజలందరికీ ఆరోగ్యాన్ని అందించడంలో ఆర్ఎంపీల పాత్ర చాలా ఉందని జిల్లా ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు తన అభిప్రాయం వ్యక్తం చేశారు. మండల పరిధి లోని రావినూతల గ్రామంలో మంగళవారం ఆర్.ఎం.పి గోపి నివాసం వద్ద ఆ సంఘం మండల అధ్యక్షులు యంగల గౌతం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ తెలంగాణలోని ఆర్ఎంపీలకు వైజ్ఞానిక శిక్షణ ఇచ్చి అధికారిక సర్టిఫికెట్లను ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు ప్రాథమిక స్థాయిలో వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీ, పీఎంపీల సేవలను మెరుగుపరచాలన్నారు.గత ప్రభుత్వంలో ఇచ్చిన 429జీవోలను అమలు చేసి వాళ్లకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేసి వాళ్ళ స్థాయిలో వైద్యం అందే విధంగా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందన్నారు.పేద ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం చేస్తున్న వాళ్లపైన కేసులు బనాయించడం,అరెస్టు చేయడం అనేది ఈ సమస్యకు పరిష్కారం కాదన్నారు.సంఘం మండల అధ్యక్షులు యం గౌతం మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తమకి ఇచ్చిన జీవోలు అమలు చేసి ఆర్ఎంపీలకు పరిధి విధించి ఆ పరిధిలో వైద్యం చేసే విధంగా చేయడమే దానికి సరైన పరిష్కార మార్గమని తెలిపారు,దాడులు జరుగుతున్నాయని వైద్యవృత్తికి దూరంగా ఉండకుండా ప్రాథమిక చికిత్స అందిస్తూ జాగ్రత్తలు పాటించాలన్నారు, సంఘ సభ్యులకు అన్నివేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు జేడి మూర్తి,ఎస్కే ఖాసీం,ఎస్కే పెంటూ సాహెబ్, మండల కార్యదర్శి టీ బాలు,మండల కమిటీ సభ్యులు మర్రి కరణం, సుధాకర్,పలు మండలాల ఆర్ఎంపిల నాయకులు, స్థానిక ఆర్ఎంపిలు పాల్గొన్నారు.

## ప్రజాసేవయే పరమవదిగా ముందుకు సాగుతున్న మొహమ్మద్ గౌస్..

ట్రైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ప్రజా" సేవయే పరమావధిగా.. మన్ననలందుకుంటున్న మహమ్మద్ గౌస్ కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకుడు మాట్లాడుతూ... ప్రజాసేవయే తన లక్ష్యం, సమస్యల పరిష్కారమే తన గమ్యం అనే లక్ష్యంతో ముందుకు సాగుతూ రాజకీయంలో దినదినాభివృద్ధి చెందుతూన్నరు. బాన్సువాడ మున్సిపాలిటీలోని 13వ వార్డు లో ప్రజాసేవ చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న మహ్మద్ గౌస్ నిస్వార్థ సేవ ప్రజలపై ఆయనకు ఉన్న అంకుటిత దీక్ష ఎంతో గొప్పదని బాన్సువాడ మున్సిపాలిటీ 13వ వార్డు ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మహమ్మద్ గౌస్ 13వ వార్డుకు చెందిన ప్రజలకు ఏ సమస్య వచ్చినా కుల మతాలకతీతంగా పార్టీల గురించి పట్టించుకోకుండా సహాయం చేయడంలో ముందుంటాడని వారు కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి ఆయనకు పలుమార్లు సన్మానం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో తప్పకుండా ఆయన్ని గెలిపించుకొని ఆయన సేవలు పొందుతామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ సందర్భంగా మమ్మద్ గౌస్ మాట్లాడుతూ ప్రజలు తనపై ఉంచుకున్న నమ్మకాన్ని, పెంచుకున్న అభిమానాన్ని ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయనని ఆయన అన్నారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దిశా నిర్దేశం ప్రకారం సాగుతూ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా చూసుకోవడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన అన్నారు....

## బీర్కూర్ మాజీ సర్పంచ్ సానేపు గంగారంనీ పరామర్శించిన కాసుల బాలరాజు..

ట్రైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని బీర్కూరు మండల కేంద్రం మాజీ సర్పంచ్ సా నే పు గంగారం నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంగా మంగళవారం హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్న రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు. ఈ సందర్భంగా ఆయనగంగారంకు మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు పొందిన యు.డి.సి లక్ష్మణ్కు అంబేద్కర్ సంఘం సన్మానం

ట్రైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ




స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్ చేత ఆరోగ్యశాఖ తరఫున ఉత్తమ అవార్డు అందుకున్న బాన్సువాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ స్పెషల్ అకౌంటెంట్ లక్ష్మణ్ను మంగళవారం అంబేద్కర్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఏరియా హాస్పిటల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సామాజిక ఆశయ సాధన వ్యవస్థాపక అధ్యక్షులు సందుల గంగారం, బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు, బోర్లం గ్రామ మాలమహానాడు అధ్యక్షులు బేగరి డాక్టర్ సాయిలు, సంఘ సభ్యుడు మన్నె సురేష్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు లక్ష్మణ్కు శాలువా కప్పి సత్కరించారు. అవార్డు అందుకోవడం ద్వారా సామాజిక సేవా భావనకు గుర్తింపు లభించిందని వారు అభినందించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, ఇతరులు పాల్గొన్నారు.

## చిన్నారికి ఆశీర్వచనాలు

ట్రైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు ఆలస్యం రవి ,పద్మల మనవరాలి జన్మదిన సందర్భంగా పలువురు ఆశీర్వచనాలు అందజేసినారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడుపల్లి గోపాలరావు, సామినేని రామారావు, వత్సవాయి జానకి రాములు ,దొండపాటి నాగేశ్వరరావు , రాచబంటి రాము , మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,ఆదర్శ స్కూల్ ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్,మండల సిపిఎం నాయకులు మునుకుంట్ల సుబ్బారావు ,తోటకూరి వెంకట నరసయ్య, తన్నీరు పాపయ్య,కాంగ్రెస్ నాయకులు ఎల్లంపల్లి సతీష్ ఎల్లంపల్లి చిన్న అప్పారావు, టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ,సామినేని బాబురావు,ఆళ్ల పానకాలరావు, గ్రామ పెద్దలు అంబటి లచ్చయ్య, , సిలివేరి సైదులు,రౌతు అప్పారావు,ఆలస్యం శంకర్, నన్నక అప్పారావు, బోడెపుడి కిరణ్, ఆలస్యం శ్రీనివాసరావు, డాక్టర్ మురళి , తాత శ్రీను, మండపూడి మదన్,తన్నీరు నరసింహారావు, తోటకూరి పుల్లారావు,తోటకూరి సత్యనారాయణ,జొన్నలగడ్డ సందీప్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
20-08-2025


# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశాలకు వెంటనే పెండింగ్ జీతాలు ఇవ్వాలి..

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




ఆశా వర్కర్లకు జూలై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలి, ఆగస్టు నెల పారితోషికాలు ఆలస్యం చేయకుండా గతంలో చెల్లించినట్లు సకాలంలో చెల్లించాలి, ఫిక్సిడ్ వేతనం రూ.18,000/-లు,2023 సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారు. సమ్మె సందర్భంగా ఆనాటి ఉన్నతాధికారులు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో జరిపిన చర్చలు ఇచ్చిన కొన్ని నిర్దిష్టమైన హామీలను ఇప్పటికే అనేక సార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము. గత ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశాము, సమస్యల పరిష్కారం కోసం కోఠి వద్ద జరిగిన ధర్నాల సందర్భంగా రాష్ట్ర ఉన్నతాధికారులు రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని, ప్రమోషన్స్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు, వెంటనే ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి లేని పక్షంలో ఆందోళన పోరాటాలకు సిద్ధం అవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం బాలానగర్ పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ పద్మజ కి వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అనిత, సబియా, విజయలక్ష్మి, వినోద, మంజుల, అఖిల, సుమలత, రాజేశ్వరి, ధనలక్ష్మి, మేకల మౌనిక, కుమారి, రవళి, సుశీల ,లలిత, స్వాతి, తదితరులు పాల్గొన్నారు..

# బిల్లులు రాక ఏరియా ఆసుపత్రి కాంట్రాక్టర్ పనులు నిలిపివేత..!

## 15 కోట్ల పని చేస్తే ఒక కోటిన్నర బిల్లు వచ్చిందని ఆవేదన..

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల పరిధిలోని వంద పడకల ఏరియా ఆసుపత్రి భూమి పూజ చేసి ప్రారంబించి కట్టడాలు మొదలుపెట్టారు 10 నెలల కాలంలో 15 కోట్లకు మించి బిల్డింగును కడుతున్న కాంట్రాక్టర్ తొందర తొందరగా పనులు చేసినప్పటికీ నిధులు సరిగా రాక పనులు ఎలా చేయాలని ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన నిధులు ఒక కోటి 50 లక్షలు మాత్రమే,తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలోని సుమారు 35 కోట్ల వ్యయంతో తలపెట్టిన ఏరియా దావకాన నిర్మాణ పనులు ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారంతో ప్రారంభించి పనులు కొనసాగుతున్నాయి,ఏరియా దావకాన సదర్ కాంట్రాక్టర్ నవీన్ కుమార్ నిర్మాణ పనులు త్వరగా కొనసాగించారు, మొదటి దశలో సుమారు 18 నెలలు పనిచేసిన 13 కోట్ల వ్యయంతో అప్పులు తెచ్చి బిల్డింగ్ నిర్మాణ పనులు చేపట్టారు. ప్రభుత్వం మొదట దఫాలో కేవలం ఒక కోటి 30 లక్షలు మాత్రమే మంజూరు చేసింది దీనితో కాంట్రాక్టర్ మూల్గే నక్కపై తాటిపండు పడ్డ చందంగా మారింది మిగతా బిల్లులు 18 నెలలు దాటిన బిల్లులు పెట్టినప్పటికీ నేటి వరకు కూడా తిరిగి బిల్లులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణము నిర్మాణ పనులు నిలిపివేసినట్లు కాంట్రాక్టర్ తెలిపారు. నాకు ఆర్థికంగా డబ్బులు లేకున్నా అప్పుచేసి తొందర్లోనే బిల్డింగ్ అప్పచెబుదామని అనుకుంటే నాకు 35 కోట్లలో సగం బిల్లు కూడా రాకపోవడం ఇప్పటికీ 15 కోట్లు దాటిన పెట్టుబడి పెట్టినానని నాకు బయట తెచ్చిన అప్పులు పెరిగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున తక్షణమే జిల్లా అధికారులు స్పందించి తుంగతుర్తి ఏరియా హాస్పిటల్ కు బిల్లును సాంక్షన్ చేయాలని సదరు కాంట్రాక్టర్ ప్రాధేయపడుతున్నారు.

# జిల్లాలో బీజేపీని తిరుగులేని శక్తిగా బలోపేతం చేస్తాం..

## ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తమ కర్తవ్యం..

## జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి (అర్బన్) జిల్లా కార్యదర్శిగా నియమితులైన సీనియర్ నాయ కులు కళ్యాణి దుర్గాప్రసాద్ నాయకులతో కలిసి మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలి పారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో కొత్తగా పదవులు పొందిన నాయకులు మరింత బాధ్యతగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థల సభ్యులందరినీ కలుపుకుని ముందుకుసాగుతూ జిల్లాలో బీజేపీని తిరుగులేని శక్తిలా బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తమ ప్రథమ కర్తవ్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు చెన్నమనేని స్రవంతి, మణిభూషణ్ చారి, పలువురు జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# గురుగోవింద్ సింగ్ కాలనీలో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

## అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు, ఇబ్బంది లేకుండా చూడాలి..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గురుగోవింద్ సింగ్ కాలనీ లో వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తూ కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉందన్న విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను పరిశీలించడం జరిగింది. వరద నీటి సమస్య గురించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్, మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురవడంతో కాలనీ లలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తూ సమస్యలు వస్తున్నాయని, వాటిని కూడా జి.ఎచ్.ఎం.సి, మాన్ సున్, హైడ్రా సిబ్బంది సకాలంలో స్పందించి వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జీహెచ్ఎంసి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందు బాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని తెలియజెసారు. కార్యక్రమంలో మోజెస్, కె.శ్రీనివాస్, రాజుగౌడ్, షఫీ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు..

# మహాత్మా గాంధీ.. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి..

## తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ జిల్లా ఆర్య వైశ్య సంఘంఉపాధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తూ తుంగతుర్తి మాజీ ఎంపీపీ ఆర్యవైశ్య ఉప అధ్యక్షులు తాటికొండ సీతయ్య పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడు తూ కల్వకుర్తి పట్టణ కేంద్రం లో భారత స్వాతంత్రో ద్యమరథ సారథి.. జాతిపిత. అహింసావాది. మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు ఈగ నాగన్న ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రం లోని గాంధీ విగ్రహం వద్ద నల్లభ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమం లో బండారు దయాకర్. తల్లాడ కేదారి. ఓరుగంటి శ్రీనివాస్. ఓరుగంటి అశోక్. గుండా శ్రీనివాస్. గుమ్మడివెల్లి శ్రీనివాస్. మాశెట్టి వెంకన్న. బుద్ధా వీరయ్య. ఓరుగంటి సుభాష్. తోట సత్యనారాయణ. తల్లాడ బిక్షం. తల్లాడ శ్రీహరి. తల్లాడ శ్రీనివాస్. తాళ్లపల్లి సోమన్న, గోపారపు సత్యనారాయణ, ఇరుకుల్ల రాజు. తల్లాడ నారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ గుండగాని రాములు గౌడ్ పాల్గొని సంఘీభావం తెలియ చేశారు.

# గణేష్ ఉత్సవ కమిటీలు జాగ్రత్తలు పాటించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం




గణేష్ ఉత్సవ కమిటీలు జాగ్రత్తలు పాటించడం చాలా అవసరం, రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, సాంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఫణిగిరి ఆనంద్ గార్డెన్ లో మండలంలోని అన్ని ఉత్సవ కమిటీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో తాగు సూచనలు చేసారు, భద్రతా చర్యలు, నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ముందస్తు ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేయాలని సూచించారు. మట్టి గణపతి ప్రతిమలను ప్రతిష్టించి పర్యావరణాన్ని రక్షించాలని, పరిసరాలను అపరిశుభ్రం చేయకూడదని, డీజే సౌండ్స్, బాణసంచా నిషేధమని స్పష్టం చేశారు. మండపాల ఏర్పాటుకు సంబంధిత పోలీసు, విద్యుత్, అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లో లేదా ప్రైవేట్ స్థలాల్లో మండపాలు ఏర్పాటు చేసే ముందు సంబంధిత అధికారుల/యజమాని అనుమతి పత్రం ఉండాలని తెలిపారు. వివాదాస్పద ప్రాంతాల్లో మండపాలు ఏర్పాటు చేయరాదని, రెచ్చగొట్టే ప్రసంగాలు, పాటలు నిషేధమని పేర్కొన్నారు. భక్తి గీతాలే ప్రసారం చేయాలని సూచించారు. మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు అందుబాటులో ఉండాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగితే కమిటీ సభ్యులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో అధికారులు తహసిల్దార్ హరి కిషోర్ శర్మ ఎంపీడీవో మారయ్య ఎస్సై ఐలయ్య పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి ఇద్దరు దుర్మరణం..

చేపల వేటకు వెళ్లి ఇద్దరు వ్యక్తులు ప్రమాదవశాత్తు దుర్మరణం చెందిన ఘటన భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. భువనగిరి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాజ్ పూర్ గ్రామానికి చెందిన షేక్ జహంగీర్ (52) చేనేటి వాగులో చేపలు పట్టేందుకు తన స్నేహితుడు భువనగిరి పట్టణానికి చెందిన వెంకటేష్ (53)తో కలిసి చిన్నేటి వాగు వద్దకు వెళ్లారు. అక్కడ వల వేసి చేపలు పట్టేందుకు ప్రయత్నిస్తుండగా వల చిక్కుకుంది. దాన్ని తీసే క్రమంలో ఒక వ్యక్తి వెళ్లగా ప్రమాదవశాత్తు చెక్ డ్యాం నుంచి కింద పడిపోయాడు. అతడిని కాపాడడానికి వెళ్లిన మరో వ్యక్తి సైతం అక్కడే చిక్కుకోగా ఇద్దరు దుర్మరణం చెందడంతో తాజ్పూర్ గ్రామంలో, భువనగిరి జిల్లా కేంద్రంలో విషాదచాయలు అలుముకున్నాయి. మృతదేహాలను భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

# టై, బెల్ట్, బ్యాడ్జ్లు వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల సీతంపేట విద్యార్థులకు పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కె.వెంకటేశ్వర్లు టై,బెల్ట్,బ్యాడ్జ్ లను ప్రధానం చేశారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కనపర్తి గారు ముఖ్య అథిదిగా పాల్గొని విద్యార్థులు మంచిగా రోజు బడికి రావాలని, బాగా చదవాలని రోజు యూనిఫాం వేసుకొని ఇప్పుడిచ్చిన టై,బెల్ట్,బ్యాడ్జ్ లు ధరించాలని పాఠశాలకు మంచిపేరు తేవాలని సూచించారు.టై,బెల్ట్,బ్యాడ్జ్ లను స్థానిక ఊరిపెద్ద శానం చందర్ రావు స్పాన్సర్ చేశారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.సుచేత అధ్యక్షత వహించగా ఉపాధ్యాయులు జి.సీతారాములు, టి.సహదేవ్, టి.శ్రీనివాసరావు, జి.నాగలక్ష్మి, సి.ఆర్.పి పద్మజ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకనక దుర్గాదేవి శీతల దేవి కాళికాదేవి ఆలయంలో అమ్మవార్ల 29వ వార్షిక మహోత్సవం..

## ముఖ్య అతిథిగా బాలానగర్ ఏసీపీ పింగళి నరేష్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలోని శ్రీకనక దుర్గాదేవి శీతల దేవి కాళికాదేవి ఆలయంలో అమ్మవార్ల 29వ ప్రతి ష్టాపన వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆలయంలో దోర్భాల కాశీనాథ్ శర్మ పర్య వేక్షణలో ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాలానగర్ ఏసిపి పింగళి నరేష్ రెడ్డి, ఇండస్ట్రియల్ ట్రాన్స్ పోర్ట్ శివారెడ్డిని, నవజీవన్ నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ ఆర్. కె. రాజు హాజరై హోమంలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం జవహర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు దేవాలయ కమిటీ సభ్యులు బాలనగర్ ఏసిపి నరేష్ రెడ్డి , శివారెడ్డి, ఆర్ కె రాజు లను శాలువాతో సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ దేవాలయ కమిటీ సభ్యులు కె. శ్రీనివాస్ రెడ్డి కుక్కల రాము ముదిరాజ్, ఎస్ఆర్ ఎంటీ వెంకటేష్, శ్రీనివాస్ చారి, దుర్గాప్రసాద్, యు. రవీందర్ కె. లింగం, ఎల్వీ శ్రీకాంత్ రమేష్ గౌడ్, యు. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు...

# నాగులవంచలో సైడ్ కాలువలలో మట్టి పూడికతీత



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామ పంచాయతీలు పంచాయతీలో పారిశుద్ధ్య పనులు గ్రామ కార్యదర్శి బుద్దే చిరంజీవి ఆధ్వర్యంలో ముమ్మరంగా జరుగుతున్నాయి సైడ్ కాలవలలో మట్టిని తొలగించడంతోపాటు మురికి నీరు నిలవకుండా చేస్తున్నారు. ఒకవైపు భారీ వర్షాలు ఉన్నప్పటికీ పరిశుద్ధ పనులను ముమ్మరంగా చేస్తున్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చింతకాని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తనిఖీ



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మంగళవారం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర , మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస చింతకాని మండలంలోని చింతకాని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తనిఖీ చేయడం జరిగింది .గోదాములో ఉన్న ఎరువులు స్టాక్ రిజిస్టర్లు బిల్లు బుక్కులు స్టాక్ బోర్డులు మరియు పీవోఎష్ మిషన్ లో ఉన్న స్టాకును పరిశీలించడం జరిగింది. అనంతరం సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేదని తెలిపినారు. రైతులు ప్రస్తుతం పంటలకు సరిపడా మోతాదు మాత్రమే యూరియా వాడుకోవాలని, మరియు యూరియా దొరకదని అపోహలో పెంచుకొని ఉపయోగించకుండా ఇళ్లల్లో దాచిపెట్టుకో రాదని సూచించారు .దీని వలన ప్రస్తుతం అవసరం ఉన్న రైతులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంటుందని తెలిపినారు. అవసరానికి మించి యూరియా కట్టలను తీసుకొని ఇళ్లలో నిలువ పెట్టరాదని కోరినారు సరిపడా యూరియా వస్తుందని తెలిపినారు. నానో యూరియా కలుగు ఉపయోగాలను గురించి రైతులకు వివరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శేఖర్ రెడ్డి సీఈఓ శ్రీనివాసరావు రైతులు పాల్గొనడం జరిగింది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
20-08-2025



# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రభుత్వం ప్రత్యేక హెలికాప్టర్ ను ఏర్పాటు చేయాలి**

**బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జిలిబడే నాగజ్యోతి**

టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు జిల్లా ప్రతినిధి :



రాష్ట్రంలో భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో ములుగు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంలో లోతట్టు ప్రాంతాలలో మరియు గోదావరి పరివారక ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బంగాళాఖాతంలో అల్పపీడన ధోరణి వల్ల జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్వీయ నియంత్రణ పాటించాలని ఆమె కోరారు, వాతావరణ శాఖ సూచన మేరకు మృత్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని ఆమె తెలిపారు. ముంపు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని ఆమె కోరారు. భారీ వర్షాలకు కురుస్తున్న నేపథ్యంలో ముందస్తుగా ప్రభుత్వం ప్రత్యేక హెలికాప్టర్ ఏర్పాటు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గంలోని లోతట్టు మండలాలైన కన్నాయిగూడెం, ఏటురునాగారం మంగపేట, తాడ్వాయి, ప్రాంత ప్రజల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన చోట టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆమె కోరారు. జిల్లాలలో అవసరమైన చోట ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను ఏర్పాటు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించి పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కొండాయి, మల్యాల, పోయే బ్రిడ్జి గత ఏడాది వర్షాలు కురుస్తున్న సమయంలో భారీ వరదకు బ్రిడ్జి కూలిపోవడం జరిగిందని ఇక్కడి శాసనసభ్యులు,మంత్రి సీతక్క అధికారంలో ఉండి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా బ్రిడ్జికి పరిష్కారం చూపకపోవడం, ఈ ప్రాంత ప్రజల ఓట్లు వేసుకొని ఇక్కడి ప్రజలను మోసం చేసినట్లేనని ఆమె ఆరోపించారు. అదేవిధంగా కొండాయి మల్యాల గ్రామాల ప్రజలకు వాగు దాటడం కోసం పడవలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వాతావరణ శాఖ హెచ్చరిక చేస్తున్న సందర్భంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి స్వీయ నియంత్రణ పాటించాలని ఆమె కోరారు.

## ప్రమాద స్థితిలో ఉన్న గడ్డర్ సమస్యను త్వరగా పరిష్కరించండి

**కార్పొరేటర్ రోజా దేవి రంగారావు**

టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్ పల్లి



శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లో గల వడ్డేపల్లి ఎంక్లేవ్ పక్కన నాలా మీదుగా మాధవరం నగర్ కాలనీకి ఏర్పాటుచేసిన లింక్ రోడ్ పైన గడ్డర్ ను ఒక ఆటో డీ కొట్టడం వలన గడ్డర్ వంగిపోయి పడిపోయే ప్రమాద స్థితిలో ఉన్నందున అధికారులు ఏ ఈ నిఖిల్, తో కలిసి పరిశీలించిన డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల దృష్ట్యా గడ్డర్ ఏ క్షణానైనా పడిపోయే ప్రమాదం ఉన్నందువలన ముందస్తు చర్యలుగా అక్కడి రోడ్డు పైన రాకపోకలు ఆపేసి గడ్డర్ మరమత్తు పనులు వీలైనంత త్వరగా చేపట్టి వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు.

## ప్రపంచం ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**లూయిస్ డాగురెకు నివాళులు అర్పించిన ఫోటోగ్రాఫర్లు**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించినా ఫోటోగ్రాఫర్లు ఈ ప్రక్రియ "డాక్యురో టైప్"ఆవిష్కరణ జ్ఞాపకార్థం ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపు కుంటారు. ఆయన దీనిని 1837 లో అభివృద్ధి చేయగా ఫ్రెంచ్ ప్రభుత్వం ఆగస్టు 19, 1839న ప్రపంచానికి బహుమతిగా ప్రకటించింది. ఈ ముఖ్యమైన మైలురాయిని గౌరవించడానికి ఆగస్టు 19వ తేదీని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం గా ఎంపిక చేశారు ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించాలని ఆలోచనను 1988లో భారతదేశానికి చెందిన ఫోటోగ్రాఫిక్ టీచర్ ఓ.పి శర్మ ప్రతిపాదించాడు ఆయన ఆలోచనను అనుసరించి ఆయన కృషి ఫలితముగా 1991 లో మొదటిసారిగా అంతర్జాతీయ ఫోటోగ్రాఫి దినోత్సవాన్ని నిర్వహించారు అప్పటినుంచి ప్రతి సంవత్సరం ఫోటోగ్రాపి దినోత్సవం నిర్వహిస్తున్నారు అని తిరుమలగిరి మండలం ఫోటో గ్రాఫర్స్ జలగం వేణు, మేడిపల్లి అశోక్, తెలంగాణ గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్, బండారి మహేష్, లింగాల మల్లేష్, దేవరకొండ మురళి తదితరులు పాల్గొన్నారు....

## మంత్రుల నియోజకవర్గ కేంద్రాల్లో దళిత బంధు నిరసన కార్యక్రమాలు చేపడతాం

**తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్**

**రాష్ట్ర కోఆర్డినేటర్ మడికొండ రమేష్,**

**రాష్ట్ర సలహాదారు దర్శనాల సంజీవ**

టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు జిల్లా ప్రతినిధి :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు దాటిన వివిధ జిల్లా కలెక్టర్ల ఎకౌంట్లో ఉన్న దళిత బంధు నిధులు విడుదల చేయకుండా, అంబేద్కర్ అభయహస్తం పథకం ప్రారంభించ కుండా, చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ లోని అంశాలను అమలు చేయకుండా దళితులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడానికి త్వరలోనే మంత్రుల నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగుల మహేష్ అన్నారు. రాష్ట్ర కోఆర్డినేటర్ మడికొండ రమేష్ రాష్ట్ర సలహాదారు దర్శనాల సంజీవ తో కలిసి పత్రిక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోగిల మహేష్ మాట్లాడుతూ 18 నెలలుగా ఎన్నో ఉద్యమాలు చేసిన రేపు మాపు నిధులను దళిత బంధు బాధితుల ఎకౌంట్లో జమ చేస్తామని చెప్తూ దళితులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అలాగే అంబేద్కర్ అభయ హస్తం పథకం ప్రారంభించే విధంగా, ఎస్సీ డిక్లరేషన్ను అమలు చేసే విధంగా నిరంతరం ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని కోగిల మహేష్ తెలిపారు. కేవలం ఓట్ల కోసమే దళితులను వంచించడానికి మేనిఫెస్టోలో అంబేద్కర్ అభయహస్తం మరియు చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ను పెట్టినట్లు స్పష్టంగా దళితులకు అర్థమవుతుందని తగిన గుణపాఠం చెప్పడానికి ప్రతిపక్షాలను మరియు మేధావులను దళిత సంఘాలను కలుపుకొని దళిత బంధు సాధన సమితి కార్యాచరణలో వారిని భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ ఒక్క దళితులు కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వద్దని వారు కోరారు. దళితులంతా ఐకమత్యంగా ముందుకు సాగాలని ఓటు ద్వారానే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోగిల మహేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి నాయకులు ఎనగందుల మొగిలి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ములుగులో ఘనంగా ఫోటోగ్రాఫర్స్ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :

ములుగు జిల్లా కేంద్రంలోని రామప్ప ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం రోజున ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ రహదారిపై బాలాజీ నిరంజన్ ఫోటో స్టూడియో ముందు ప్రపంచ ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాలవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఠాగూరే చిత్రపటంతో జాతీయరహరి పై ర్యాలీ నిర్వహించి ఫోటోగ్రాఫర్ల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఫోటోగ్రాఫర్ లను ఉద్దేశించి రామప్ప ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కందుల రవీందర్, జక్కుల సదానందం మాట్లాడుతూ 1839 ఆగస్టు 9న ఫ్యాన్స్ ప్రభుత్వం డగేరియా టైప్ అనే మొదటి ప్రాక్టికల్ ఫోటోగ్రఫీ ప్రక్రియను ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉంచిందని అన్నారు. ఈ విధానం ద్వారా లోహపు పలక పైన స్పష్టమైన శాశ్వత చిత్రాలను తీయగలిగారని తెలినారు. ఫ్రెంచ్ ఆవిష్కర్త లూయిస్ డాగూరే ఈ ప్రక్రియను అభివృద్ధి చేసి మొదటిసారి ఫోటోగ్రఫీ ఒక శాస్త్రీయ ఆవిష్కరణగా ప్రజల కందరికి కళారూపంగా మార్చాలని గుర్తు చేశారు. లూయిస్ డాగూరియా ప్రపంచంలోని అందరికీ అందుబాటులోకి ఆగస్టు 19వ తేదిన 1939 రోజున బహుమతిగా అందించారని అన్నారు. ఆరోజు నుండి ఆగస్టు 19న ఫోటోగ్రాఫర్స్ అందరూ ఒక పండుగ వాతావరణంలో ప్రపంచ ఫోటోగ్రఫీ డే జరుపుకుంటున్నామని అన్నారు. ఫోటోగ్రాఫర్ అంతా ఐకమత్యంతో ఉండాలని కోరారు. నిరుద్యోగ యువతీ, యువకులు జీవనోపాధి కోసం ఫోటోగ్రఫీ రంగాన్ని ఎంచుకుంటున్నారని గుర్తు చేశారు. రోజు రోజుకు అత్యాధునిక పరిజ్ఞానంతో ఫోటోగ్రఫీ రంగం అభివృద్ధి చెందని దానికి అనుగుణంగా ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ సంసిద్ధులై ఫోటోగ్రఫీ రంగంలో రానించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫోటోగ్రాఫర్లకు ఆరోగ్య బీమాతో పాటు కార్పోరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందించే విధంగా జీవోలు తీసుకురావాలని కోరారు. ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చుకొని జీవిత భద్రత లేని ఈ రంగంలో ఎందరో నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు పొందుతున్నారని అన్నారు. ఇలాంటి ఫోటోగ్రాఫీ రంగాన్ని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ గాదం దేవేందర్, యుగంధర్, కుసుమ రాజు, శ్రీనివాస్, నవీన్, సతీష్, ముకులోత్ శరత్, బోనాల వినీత్ చారి, చిదర్ల సాయి, ఆజ్మీర సునిల్, విజేయ్, తదితరులు పాల్గొన్నారు.

## రానున్న గ్రామపంచాయతీ ఎలక్షన్లకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉండాలి

**అధ్యక్షులు వారి సుబ్బారావు**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం మండల పార్టీ అధ్యక్షులు అవ్వరు సుబ్బారావు ఆధ్వర్యంలోఈ సమావేశం లో వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను నిలుపుతామని పోటీ చేయాలనుకునే కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీని బలోపేతం చేయాలని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో భువనగిరి అసెంబ్లీ మరియు ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం పరిశీలకులు గుమ్మడి అంజి రెడ్డి రాష్ట్ర నాయకులు శ్రీపతి రామ్ రెడ్డి కులను వేణుగోపాల్ రెడ్డి కుందారపు యాదయ్య మండల పార్టీ ఉపాధ్యక్షులు మైల గోపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కాటేపల్లి వెంకటేశం గ్రామ శాఖ అధ్యక్షుడు నీళ్ల జంగయ్య స్వామి బిక్షపతి శ్రీధర్ మేకల వెంకటేశం ముత్యాల నరసింహ సత్తయ్య రాములు నరసింహ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు బకాయి వేతనం ఇప్పించిన బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి

టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలిలోని సెంట్రల్ యూనివర్సిటీలో భవన నిర్మాణ పనులు చేసిన ఆరుగురు కార్మికులకు మూడు సంవత్సరాలుగా రాని బకాయి వేతనం ఇప్పించారు. బిల్డర్ విష్ణువర్ధన్ రెడ్డి వద్ద నుంచి రూ. 2,50,000/- వేతన బకాయిలను ఇప్పించడంలో బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కీలక పాత్ర పోషించారు. 2021లో భవన నిర్మాణ పనులు పూర్తి చేసిన కార్మికులు ౧ దేవరం రమేష్, చంద్ర సాహూ, సంతోష్ మాత్రే, రంజిత్ కుమార్, యోగేబ్ధర్ బహే, గురు ప్రసాద్ బహే ౧ పలుమార్లు అడిగినా బిల్డర్ వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించాడు. దీంతో కార్మికులు తోటి సహచరుల సూచనతో కార్మిక నాయకుడు రవిని సంప్రదించారు. తక్షణమే స్పందించిన రవి బిల్డర్తో పలుమార్లు చర్చించి, చివరికి కార్మికులకు రావలసిన మొత్తం వేతనాన్ని అందజేయించారు. తమకు న్యాయం జరిగిందని కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తూ రవికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం.. రోగులకు పండ్ల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :



ములుగు జిల్లాలో ప్రపంచ ఫోటోగ్రాఫర్ 186 వదినోత్సవం సందర్భంగా డాగురె చిత్రపటానికి పూలమాలవేసి వారు ఏర్పాటు చేసినటువంటి ఫోటో కెమెరాను గుర్తు చేసుకుని ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సంఘం ద్వారా మరొకసారి డాగురె చిత్రపటానికి పూలమాలవేసి వారిని గుర్తు చేసుకున్నారు. ఈ యొక్క ఫోటోతో ఎన్నో కళారంగానికి వన్నెతెచ్చిన కెమెరాలను గుర్తు చేసు కొని వాటి ద్వారా ఎంతో మంది జీవన ఉపాధి పొందుతూ జీవనం గడుపుతున్నారని చెబుతు న్నారు. అనంతరం బాస్ ఫోటో స్టూడియో టీం ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఫోటోగ్రాఫర్స్ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరెంటెంట్ చంద్రశేఖర్, ఆర్ ఎం ఓ సంపత్, బాస్ ఫోటో స్టూడియో మాట్ల బద్రి, మాట్ల సంపత్,సాగర్, సాయి, అజయ్, సాయి, రమేష్, తరుణ్, వివిధ ఫోటోగ్రాఫర్స్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## టైమ్స్ ఆఫ్ వార్త ఎఫెక్ట్

- **5 గురు డేటా ఎంట్రీ ఆపరేటర్ల కొనసాగింపు పై అనుమతి కోసం పై అధికారులకు లేఖ**
- **అవుట్ సోర్సింగ్ లో సీనియారిటీ నిబంధన లేదు**
- **మోహనకృష్ణ ఆరోపణలు నిరాధారమైన ములుగు సీఈ (ఐబి) కుమారస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :

డాటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకం అవుట్సోర్సింగ్ లో సీనియార్టీ నిబంధనలో లేదని నీటిపారుదల శాఖ ములుగు చీఫ్ ఇంజనీర్ కుమారస్వామి తెలిపారు. 9 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్ల ఔట్సోర్సింగ్ కింద వినియోగించుకొనుటకు ములుగు యూనిట్ కు కేటాయించడం జరిగిందనీ అన్నారు. అట్టి 9 మందిని 31. 3. 2025 వరకు యూనిట్లో కొనసాగించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తొమ్మిది మంది నుండి కేవలం ఐదుగురిని మాత్రమే కొనసాగించాలని ఆదేశాలు రావడంతో 9 మంది నుండి ఐదుగురిని మాత్రమే ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపికలో సీనియారిటీ ప్రాతిపదిక నిబంధన లేదని ఆయన పేర్కొన్నారు. అయితే మిగతా నలుగురు డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా కొనసాగించేందుకు గాను అనుమతి కోసం పై అధికారులకు లేఖ ద్వారా కోరడం జరిగిందనీ చీఫ్ ఇంజనీర్ తెలిపారు. ఇటీవల శివ మోహనకృష్ణ అడిషనల్ కలెక్టర్కు ఇచ్చిన వినతి పత్రంలో ఆరోపించిన ఆరోపణలు నిరాధారమైనవని ఆయన స్పష్టం చేశారు.

## ఘనంగా బిఆర్ఎస్ కోఆర్డినేటర్ సతీష్ అరోరా జన్మదిన వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా జన్మదిన శుభ సందర్భంగా ఆర్ ఆర్ చికెన్ సెంటర్ రోడ్ నెంబర్ త్రి ఆఫీస్ దగ్గర కేక్ కటింగ్ కార్యక్రమం, అనంతరం, కూకట్ పల్లి నియోజకవర్గం అభివృద్ధి రథసారథి హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆశీస్సులతో , బాలాజీ నగర్ కార్పొరేటర్ శిరీషా బాబురావు బిఆర్ ఎస్ నాయకులు పవన్ కుమార్ చేతుల మీదుగా శివానంద రీహబిలేషన్ సెంటర్ నందు పేషెంట్ లందరికీ పండ్లు. బ్రెడ్స్, స్వీట్స్, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివానంద రెహబులేషన్ హెడ్స్ అనంత రెడ్డి, డాక్టర్ యోబు, మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, ప్రభాకర్ గౌడ్, వెంకటేష్ చౌదరి, సాయిబాబా చౌదరి, రాజేష్ రాయ్, రాజశేఖర్ రెడ్డి, సత్య ప్రకాష్., కం చనపల్లి నాగరాజు, చిక్కం వంశీ. మురళి ,శరత్, శ్యామ్, శ్రీనివాసరాజు, లక్ష్మణ్, వలవల నాయుడు, దినేష్ నాయుడు, మోజెస్, రావెల్ షా, ప్రకాష్, సురేష్, రంగమోహన్తదితరులు న్నారు..

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

# సీజ్ సెంటర్లకు అనుమతులా?

## ప్రజల్లో ఆగ్రహం, అధికారులపై ప్రశ్నలు

- లింగ నిర్ధారణ, అక్రమ అబార్షన్ కేసులు- భువనగిరిలో కలకలం
- లక్ష్మీనరసింహస్వామి డయాగ్నస్టిక్, ఫిటాల్ ఇమేజింగ్ సెంటర్‌లు, గాయత్రి ఆసుపత్రిపై క్రిమినల్ కేసులు
- కేసు నం. 266/2025లో డాక్టర్ దంతూరి పాండు అరెస్ట్, రూ.15,500 పర్సనల్ బాండ్‌పై బెయిల్
- కోర్టు ఆదేశాలతో సీజ్ ప్రాపర్టీ రిలీజ్, కానీ అనుమతులు నిరాకరించిన డీఎంహెచ్ఓ మనోహర్
- అక్రమ సెంటర్ల నిర్వాహకులు ఎవరు? - పట్టణ వాసుల ప్రశ్న..!
- విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి




లక్ష్మీ నరసింహ స్వామి డయాగ్నస్టిక్ స్కాన్, ఫిటాల్ ఇమేజింగ్ ఏరియా హాస్పిటల్ సమీపాన భువనగిరి




ఎస్ ఎల్ ఎన్ ఎస్ డయాగ్నస్టిక్స్ సిటీ స్కానింగ్ సెంటర్. తాతానగర్ భువనగిరి

ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గుట్టు చప్పుడు కాకుండా లింగ నిర్ధారణ చేసే దయాగ్నస్టిక్ సెంటర్ లను, అబార్షన్ చేసే ఆసుపత్రి నిర్వాహకులను మెరుపు దాడి చేసి భువనగిరి టౌన్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అదేవిధంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దయాగ్నస్టిక్ పీటాలు ఇమేజింగ్ సెంటర్లో లింగ నిర్ధారణ చేసిన డాక్టర్ తో పాటు, అందులో ఉన్న వస్తువులను సీజ్ చేసి గాయత్రి ఆస్పత్రి డాక్టర్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపుతూ, దయాగ్నస్టిక్ నిర్వాహకులు ఏ3 డాక్టర్ దంతూరి పాండు కు అండర్ సెక్షన్ 35 (3) బిఎన్ ఎస్ఎస్ అనుసరించి తేదీ 7/7/2025 న నోటీసు సర్వే చేయగా మిగతా ఏ2, ఏ4, ఏ5 లను అభిస్కాండింగ్ లు గా చూపిస్తూ క్రైమ్ నెంబర్ 266/2025 అండర్ సెక్షన్ 318(4), 316(2),88 బిఎన్ఎస్, సెక్షన్ 23 ఆఫ్ ప్రీ నటాల్ దయాగ్నస్టిక్ టెక్నిక్ ( ప్రొహిబిషన్ ఆఫ్ సెక్స్ సెలక్షన్) 1994 మరియు సెక్షన్ 5 (3) ఆఫ్ మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రిగ్నెన్సీ యాక్ట్ 1971 అనుసరించి లింక నిర్ధారణ చేసిన దయాగ్నిస్ సెంటర్ పై దాడులు నిర్వహించి అందులోని చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ చేసిన పరికరాలను పోలీసులు స్వాధీన పరుచుకొని భువనగిరి కోర్టుకు ఎఫ్ ఐ ఆర్ క్రైమ్ నెంబర్.266/2025 లో వివరించిన విషయం విధితమే.

ఈ నేపథ్యంలో గతంలో బ్యాగ్నిక్ సెంటర్ నుండి సీజ్ చేసిన కేస్ ప్రాపర్టీ రిలీజ్ కోసం టౌన్ పోలీసులు సి ఆర్ ఎంపీ నెంబర్ 520/2025,ఇన్ క్రైమ్ నెంబర్.266/2025 తేదీ.23/07/2025 న కొరిన మేరకు భువనగిరి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కం అడిషనల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ జడ్జ్. ప్రొసీడింగ్ నెంబర్ 476/2025, తేదీ 24/07/2025 న ఉత్తర్వులు జారీ చేస్తూ భువనగిరి టౌన్ పోలీసులు కేసు నమోదు చేసే ముందు స్వాధీన పరుచుకున్న మిషనరీ వస్తువులను కోర్టు విధించిన షరుతులకు లోబడి తిరిగి ఇవ్వాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేయడంతో, లక్ష్మీ నరసింహ స్వామి దయాగ్నస్టిక్ ఫిటాల్ ఇమేజింగ్ నిర్వాహకుడు డాక్టర్ దంతూరి పాడు 15 లక్షల 50వేల పర్సనల్ బాండ్, ఇద్దరు షూరిటీస్ ల సమర్పణ అనంతరం సీజ్ చేసిన వస్తువులను షరతులతో, పంచనామా నిర్వహించి ఇచ్చేయ మంటూ భువనగిరి టౌన్ పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఇది ఇలా ఉండగా చట్ట వ్యతిరేకంగా ఇద్దరు మహిళలకు లింగ నిర్ధారణ చేసిన సెంటర్ తో పాటు ఆపరేషన్ చేసిన ఆసుపత్రి డాక్టర్ల పై ఒక వైపు భువనగిరి కోర్టు లో వారి పై పలు సెక్షన్ల కింద కేసులో పెండింగ్ ఉండగా, కేవలం సీజ్ చేసిన వస్తువులు వాపస్ తీసుకున్నంత మాత్రాన, జిల్లా కలెక్టర్ చైర్మన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల అనుమతి లేకుండా కోర్టు కేసులో అండర్ ట్రయల్ నిందితులుగా ఉన్న నిర్వాకులు యధావిధిగా దయాగ్నస్టిక్ సెంటర్, ఆస్పత్రీ యధావిధిగా మళ్లీ చట్టాన్ని చేతుల్లో తీసుకొని వివిధ రకాల టెస్టులు చేసుకోవచ్చా అని తోటి వ్యాపారస్తులు రకాలుగా చర్చించుకోవడం విశేషం. అయితే ఈ విషయాలపై దృష్టి సారిం చాల్సిన అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తున్నారు.

వివిధ రకాల టెస్టులు నిర్వహిస్తున్న దయాగ్నస్టిక్ స్కానింగ్



సెంటర్లు గానీ, సిటీ స్కాన్లు నిర్వాహకులు వారు ప్రభుత్వ నిబంధనలకు పాటిస్తున్నారా లేదా అన్న విషయంపై వైద్య విద్య అధికారులు దృష్టి సారించక పోవడంతోనే పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని రోగులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు దయాగ్నొస్టిక్, సి టీ స్కాన్ సెంటర్ ను ఏర్పాటు చేయాలంటే, షరతులతో కూడుకున్న నిర్దిష్టమైన అనుమతులు అవసరం.

దయాగ్నస్టిక్, రేడియాలజీగా వర్గీకరించబడుతున్నది.

రేడియేషన్ సంబంధిత నిబంధలను కట్టుబడి ఉండాల్సి ఉంటుంది.

సిటీ స్కాన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలంటే కనీసం 20 లేక 30 మీటర్ల ఏరియా, 2.7 ఎత్తు సిలి ఉండాల్సింటుంది.

గోడలు తలుపులు సీలింగ్ ఫ్లోర్లకు రేడియేషన్ షీల్డింగ్, లేట్ లైనింగ్ తప్పనిసరి.

రేడియేషన్ లీకేజీ నివారించడానికి (ఏరీబో), కంట్రోల్ కన్సోల్ సపరేట్ రూమ్ ఉండాలి.

పేషెంట్లను చూడడానికి వ్యూయింగ్ విండో , కమ్యూనికేషన్ సిస్టం ఉండాల్సింటుంది.

### సి టి స్కాన్ కు కావలసిన పరికరాలు: -

సిటీ స్కానర్ ఏఈఆర్‌బి టైప్ అప్రూవేడ్, ఎన్ ఓ సి వాలిడేటెడ్ ఉండాలి.

మ్యానుఫ్యాక్చరర్ నుండి ఫ్రీ సేల్ సర్టిఫికెట్, వాల్యూం లైసెన్స్ అవసరమంటుంది.

రేడియేషన్ ప్రోడక్ట్ డివైసెస్, అనగా లెడ్ ప్రాన్స్, గాగుల్స్ షీల్డ్, పర్సనల్ మానిటరింగ్ సర్వీసెస్ తప్పనిసరి.

నిర్వాకులు క్వాలిఫైడ్ రేడియాలజీ, ఎంబిబిఎస్‌తో పాటు ఎండి, డి ఎన్ బి, ఇన్ రేడియాలజీ తో పాటు సంబంధిత మెడికల్ ప్రాక్టీషనర్, ఎక్స్ రే టెక్నాలజిస్ట్, డిప్లమా ఇన్ రేడియాలజీ లో అర్హత కలిగి ఉండాలి.

అంతేగాక రేడియోలాజికల్ సేఫ్టీ ఆఫీసర్ (ఆర్ఎస్ఓ) నో నియమించాల్సి ఉంటుంది.

అంతేగాక ఇతర ఏ ఈ ఆర్ బి అప్రూవల్ పొంది ఉండాలి.

పనిచేసేవారు స్టాఫ్ రేడియేషన్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ పొంది ఉండాలి.

అంతేగాక క్వాలిటీ అస్యూరెన్స్ (క్యూఎ) ఏఈఆర్‌బి ఆథరైజడ్ ఏజెన్సీల ద్వారా రేడియేషన్ వార్నింగ్ సైన్స్, గర్భిణీలకు ఇన్స్ట్రక్షన్స్ గోడపై డిస్ప్లే చేయాల్సింటుంది.

అంతేగాక అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డ్ (ఏఈఆర్‌బి) నుండి రేడియేషన్ సేఫ్టీ కోసం ప్రధాన అధికారి, రిక్రూట్ మెంట్ పర్మిషన్, ఆపరేషన్ లైసెన్స్, ఆర్ ఎస్ ఓ అప్రూవల్ పొంది ఉండాలి.

సైట్ ప్లాన్ లేఔట్ డ్రాయింగ్ సబ్ కమిటీ చేయాలి.

అప్లికేషన్ ప్రాసెస్ ఆన్లైన్ ద్వారా ఈ ఎల్ ఓ ఆర్ ఎ సిస్టం ద్వారా అప్లై చేయాలి.

### సైట్ హెల్త్ డిపార్ట్మెంట్: -

క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ (రిజిస్ట్రేషన్, రెగ్యులేషన్) యాక్ట్ 2010 ప్రకారము సెంటర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. స్టేట్ కౌన్సిల్ ఫర్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ద్వారా క్వాలిఫికేషన్, స్టాఫ్ డీటెయిల్స్, తోపాటు ఫైర్ చీఫ్ అధికారి నుంచి ఫైర్ సేఫ్టీ ఎన్ఓసి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నుండి ఎస్ పి సి బి/సిపిసిబి

బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ఆథరైజేషన్ మరియు ఎన్ఓసి కలిగి ఉండాలి.

అంతేగాక పేషెంట్స్ వెయిటింగ్ ఏరియా, రిజిస్ట్రేషన్ కౌంటర్, స్టాఫ్ రూమ్, స్టోరేజ్ ఏరియాను

ఫెసిలిటీ రేడియేషన్ సేఫ్టీకోక్ ఏ ఈ ఆర్ బి/ఆర్ ఎఫ్ ఎంఈడి సెక్షన్-3, అనుగుణంగా మొత్తం ఏరియాను డిజైన్ చేయాల్సింటుంది.

అంతేగాక లోకల్ మున్సిపాలిటీ అధికారుల నుండి ట్రేడ్ లైసెన్స్, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా స్టాఫ్ రిజిస్ట్రేషన్, ఎన్ ఏ బి ఎన్/ఎన్ ఎబిఎల్ అక్రిడేషన్ ఫార్మసీ లైసెన్సెస్ మొదలగు అనుమతులు పొందిన తర్వాతనే సిటి స్కాన్ ఎక్విప్మెంట్ కొనుగోలు చేయాల్సింటుంది.

దయాగ్నస్టిక్ ఫెటాల్ ఇమేజింగ్ సెంటర్ లు నిర్వహించే టు-డి ఏకో టెస్ట్ చేసే సిబ్బంది అనుభవజ్ఞులు ఉండాలి.

టు డైమెన్షనల్ ఇచోకర్ దయాగ్రామ్ అనేది హృదయ నిర్మాణం మరియు పనితీరును అంచనా వేయడానికి ఉపయోగించే ఒక అల్ట్రా సౌండ్ ఆధారిత పరీక్ష.

ఈ పరీక్ష చేయాలంటే కార్డియాలజిస్టులు నిర్వహించి ఫలితాలను విశ్లేషించాల్సి ఉంటుంది.

ఎ కో కార్డియోగ్రఫీ శిక్షణ పొందిన వైద్యులు, జనరల్ ఫిజీషియన్ లేదా ఇతర స్పెషలిస్ట్‌లు ఎకో కార్డియోగ్రఫీలో ప్రత్యేక శిక్షణ పొందిన వారు టెస్టను నిర్వహించాల్సింటుంది.

కార్డియాక్ సోనోగ్రాఫర్ ఈటెస్టులను సాధారణంగా రిజిస్టర్ కార్డియాక్ సోనోగ్రాఫర్ (ఆర్‌సిఎస్) లేదా రిజిస్టర్ దయాగ్నస్టిక్ కార్డియాక్ సోనోగ్రాఫర్ (ఆర్ డి సి ఎస్) అర్హత కలిగిన వారు నిర్మించాల్సి ఉంటుంది.

వీరు అల్ట్రా సౌండ్ పరికరాలు ఉపయోగించి హృదయ చిత్రాలను సేకరిస్తారు తదనంతరం వైద్యులు విశ్లేషించాల్సి ఉంటుంది.

ఈ పరిష్కరణ నిర్వహించేవారు కార్డియాక్ సోనోగ్రాఫ్ లో డిప్లమా, అసోసియేట్ డిగ్రీ కార్డియో వస్కులర్ టెక్నాలజీలో లేదా బ్యాక్ డిస్టిక్ మెడికల్ సోనోగ్రఫీలో అర్హత ఉండాలి.

### అల్ట్రా సౌండ్ టెస్టులు

ఈ టెస్టులను నిర్వహించేవారు సాధారణంగా దయాగ్నస్టిక్ మెడికల్ సోనోగ్రఫీలో అర్హత ఉండాలి. ఉదాహరణకు అబ్డామినల్, ఓబెస్ట్ టిక్ వాస్కులర్, కార్డియాక్ టెస్టులు నిర్వహించడానికి అర్హతలు కలిగి ఉండాలి.

రిజిస్టర్ దయాగ్నస్టిక్ మెడికల్ సోనోగ్రాఫర్(ఆర్‌డిఎంఎస్)

అట్రా సౌండ్ టెస్ట్ లో నిర్వహించడానికి ఆర్ డి ఎం ఎస్ సర్టిఫికెట్లు అవసరం. ఇందులో ఎస్ పి ఐ పరీక్షలతోపాటు ఇతర అర్హతలు కలిగి ఉండాలి. ఆబెస్ట్రిక్స్, గైనకాలజిస్టులో ఓ బి/ జి వై ఎన్ అర్హత కలిగి ఉండాలి వారు ఎంబీబీఎస్/ ఎంఎస్/ డి ఎన్ బి, అబెస్ట్రాట్రిక్స్ గైనకాలజీ లేదా ఓబెస్ట్రిట్రిక్స్ అల్ట్రాసౌండ్ లో శిక్షణ పొంది ఉండాలి.

గర్భిణీ స్త్రీలకు సంబంధించిన అల్ట్రా సేక్ పరీక్షలు (పీటర్ అల్ట్రా సెంక్ పరీక్ష నిర్వహించడానికి. సోనోగ్రాఫర్ ముఖ్యంగా వీరు పి సి, పి ఎన్ డి టి చట్టం ఫ్రీ కాన్ సెప్షన్ ప్రీ నాటాల్ దయాగ్నస్టిక్స్ టెక్నాలజీ యాక్ట్ సెక్షన్ 3 కింద వారు రిజిస్ట్రీ చేసుకొని ఉండాలి.

పరీక్షలు నిర్వహించడానికి ఎంబిబిఎస్ తో పాటు అల్ట్రా సౌండ్ లో శిక్షణ పొందిన ఎండి రేడియాలజీ/ బి.ఎం.ఆర్.డి లు అవసరం.

అల్ట్రా సౌండ్ సౌకర్యాలు కలిగి ఉన్న క్లినిక్ ల వివరాలను సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉండాలి.

అల్ట్రా సౌండ్ పరీక్షలు ఖచ్చితమైన ఇమేజింగ్, సరైన విశ్లేషణ ఆధారపడి ఉంటుంది. వీరు పిసి, పిఎన్‌డి టి చట్టాల ప్రకారం అల్ట్రా సౌండ్ కేంద్రాలలో పనిచేసే వైద్యులు, టెక్నీషియన్లు ఈ నిబంధనలను పాటించాల్సి ఉంటుంది.

పైన పేర్కొన్నబడిన నిబంధనలు మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అనుమతులను ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జిల్లాలోని అనుమతి దయాగ్నస్టిక్ సెంటర్లను, సిటీ స్కాన్ లు నిర్వహించే సెంటర్లను, వివిధ రకాల పరీక్షలు నిర్వహిస్తున్న వారి అర్హతలను పరిశీలించి చట్టపర చర్యలను తీసుకోకపోతే రోగుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితులు పొంచి ఉంటాయని పరిశీలకులు భావిస్తున్నారు.

## దమ్ముంటే పెట్రో ధర తగ్గించండి



(మొదటి పేజీ తరువాయి)..

పా లు, పెరుగు, పప్పు, ఉప్పు లాంటి నిత్యావసరాలపై కూడా జీఎస్టి విధించి బిజెపి ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరిచిందని అన్నారు. అంతేకాదు పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి ధరలను అడ్డగోలుగా పెంచి లక్షల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపిందని మండిపడ్డారు. ఈ పాపాలను కప్పిపుచ్చుకోవడానికే ఇప్పుడు స్లాబ్ రద్దు అంటూ లీకులు ఇస్తూ ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. గత పుష్కరకాలంగా లక్షల కోట్ల రూపాయలు పెంచిన పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి రేట్ల రూపంలో దోచుకుందని ధ్వజమెత్తారు. వేలాది రూపా యలు పెట్రోల్, ఎల్‌పిజి, డీజిల్ రూపంలో భారం మోపుతూ జిఎస్టి స్లాబ్ మార్పుతో కేవలం పదుల రూపాయల భారం తగ్గిస్తామంటూ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు.

## ఉపరాష్ట్రపతి బరిలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)..

ధర్మేంద్ర యాదవ్, ప్రమోద్ తివారీ, రజని పాటిల్, అరవంద్ సావంత్, ఎంఏ బేబీ తదితరులు హాజరయ్యారు. అంతా కలిసి జస్టిస్ సుదర్శన్రెడ్డి పేరును విపక్ష కూటమి అభ్యర్థిగా ఖరారు చేస్తూ ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఇండియా కూటమి నుంచి వైదొలగిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కూడా ఈ నిర్ణయానికి మద్దతు ప్రకటించింది. ఈ సమావేశానంతరం ఖర్గే విపక్షాల సంయుక్త ప్రకటనను మీడియాకు చదివి విన్పించారు. 'సుదర్శన్ రెడ్డి దీర్ఘకాలం పాటు న్యాయ సేవలందించారు. దేశంలోని ప్రఖ్యాత, ప్రగతిశీల న్యాయవేత్తలలో ఒకరు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా విశిష్టమైన సేవలు అందించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం పోరాడారు. ఆయన తీర్పుల్లో పేదల పక్షపాతం స్పష్టంగా కనిపిస్తుంది. రాజ్యాంగ పరిరక్షణ, ప్రాథమిక హక్కుల కాపాడేందుకు కృషి చేశారు. విపక్ష పార్టీలన్నీ ఒకే పేరుకు అంగీకారం తెలపడం సంతోషంగా ఉంది. జస్టిస్ సుదర్శన్రెడ్డి అభ్యర్థిత్వంపై ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడం జరిగింది.



## కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కొట్టేయండి..

(మొదటి పేజీ తరువాయి)..

ఇవేమీ లేకుండా కమిషన్ ఏకపక్షంగా, చట్ట వ్యతిరేకంగా నివేదికలో మాపై ఏకపక్షంగా పలు ఆరోపణలు చేసింది. సాక్షిగా విచారణకు పిలిచి అభియోగాలతో కూడిన నివేదిక ఇవ్వడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధం. కమిషన్ నిజ నిర్ధారణ మాత్రమే చేయాలని సుప్రీం కోర్టు పలు తీర్పు చెప్పింది. ఎంక్వయిరీస్ ఆఫ్ కమిషన్ యాక్ట్‌లోని 8-బి అనే సెక్షన్‌ను విధిగా అమలు చేయాలని కూడా సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఆ తీర్పులను పరిగణనలోకి తీసుకుని%ౌ % జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం గత ఏడాది మార్చి 14న జారీ చేసిన జీవో 6ను రద్దు చేయాలి. ఈ జీవో మేరకు ఏర్పాటైన కమిషన్ ఈ ఏడాది జులై 31వ తేదీన ఇచ్చిన రిపోర్టును రద్దు చేయాలి. మాపై వ్యాఖ్యలు, మీడియా ద్వారా జరగుతున్న ప్రచారం న్యాయప్రక్రియకు వ్యతిరేకం. కేసీఆర్ సీఎంగా ఉండగా పాలన చట్టపరంగా, సాంకేతిక, ఆర్థిక నిబంధనలను పొందాకే నిర్మాణం జరిగిన విషయాలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదు. రాజకీయంగా ముందే నిర్ణయించిన విధంగా చర్యలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు విజయవంతంగా పూర్తయ్యింది. తెలంగాణ రాష్ట్రం దేశానికే ధాన్యాగారంగా (రైస్ బౌల్) మార్పుకు దోహదపడింది. కమిషన్ నివేదికపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలి. కమిషన్ ఫలానా వాళ్లు తప్పు చేశారని నిర్ధారించే అధికారాలు లేవనే ప్రాథమిక సూత్రాన్ని ఉల్లంఘించింది. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించింది. మేడిగడ్డ బ్యారేజీలో ఒక పిల్లర్, వర్షాల కారణంగా కుంగిపోయింది. అదేమీ నిర్మాణ లోపం కాదు. ప్రాజెక్టు నిర్మాణం కోసం కేసీఆర్ వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకున్నారని, ప్రాజెక్టు ఖర్చులు పెరిగాయని, అధికారిక ప్రక్రియను అమలు చేయలేదనే ఆరోపణలు కమిషన్ ఎలా చెబుతుంది? అని పేర్కొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999